vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను

వార్తపత్రిక
జాతీయ తెలుగు దినపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే చిన్నబాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 68 బుధవారం , ఏప్రిల్ 08, 2026 , పేజీలు -08 వెల : 2 /-

## వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

- పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం



**హైదరాబాద్,ఏప్రిల్ 07 :** తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మేఘావృత


మిగతా2లో...

## ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు

హార్మూజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు

మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్



2లో

## ఆ లెక్కలతో మాకు సంబంధం లేదు

కేరళం సీఎం లేఖపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 07 :** తెలంగాణ రాష్ట్రంలో 2014-2023 మధ్య పరిపాలనకు, తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆకాలం బీఆర్ఎస్-బీజేపీ దుష్పరిపాలన అని తప్పించుకొనే ప్రయత్నం చేశారు. అదే సమయంలో కేరళంలో మాత్రం గత యూడీఎఫ్ ప్రభుత్వాల వల్లే అభివృద్ధి జరిగిందని పునరుద్ఘాటించారు. కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన ప్రత్యుత్తరంలో 2023-24 నిటిఆయోగ్ ఎస్డీజీ సూచికను ప్రస్తావించిన విషయం

మిగతా2లో...

## ముగిసిన ప్రచారం

నేడు మూడు రాష్ట్రాల్లో పోలింగ్



**న్యూఢిల్లీ ,ఏప్రిల్ 07 :** కేరళం, పుదుచ్చేరి, అసోం రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ముగిసింది. ఈ రాష్ట్రాల శాసనసభలకు ఒకే విడతలో గురువారం పోలింగ్ జరుగనుంది. కేరళంలో ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య ప్రధాన పోటీ జరుగుతుండగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూడా తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోంది. 2021 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో 97 శాతం నెరవేర్చామంటూ ఎల్డీఎఫ్ ప్రోగ్రెస్

మిగతా2లో...

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

● బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల ● నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రంలో పిసిసి చీఫ్



**నాగర్ కర్నూల్,ఏప్రిల్ 07 :** తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటు న్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు.

మిగతా2లో...

## తెలంగాణ సీఎంను నమ్మొద్దు

- ఆయన వాదన, ప్రచారమంతా అబద్ధం
- కేరళంలో వామపక్ష ప్రభుత్వ అద్భుత పాలన కొనసాగాలి
- ఎల్డీఎఫ్‌ను గెలిపించండి
- కేరళం ఓటర్లకు కల్వకుంట్ల కవిత వీడియో



వివరాలు 2లో

## యూరియాను శాస్త్రీయంగా వాడాలి

యూరియా యాప్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

అధిక వాడకం వల్ల భూసారం తగ్గిపోతుంది: మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఏప్రిల్ 07 :** దేశంలోనే అధికంగా యూరియా వాడుతున్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉందని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు యూరియాను అధికంగా వినియోగించవద్దని కోరారు. యూరియాను అధికంగా వాడటం వల్ల, నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, రానురాను దిగుబడులు కూడా తగ్గుతాయని, చీడ పీడల సమస్యలు


మిగతా2లో...

## తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

కర్రెగట్టుల్లో స్వేచ్ఛగా తిరిగే వెసలుబాటు

మావోయిస్టు అడ్డాలోఓ అభివృద్ధి పరుగులు

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి



**ములుగు,ఏప్రిల్ 07 :** తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసిందని డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు తుపాకుల మోతతో, అశాంతితో నిండిన తెలంగాణ అటవీ ప్రాంతాల్లో

మిగతా2లో...

## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ

ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే

ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 07 :** ప్రాచీనకాలం నుంచి కొన సాగుతోన్న సంప్రదా యాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళళకు ప్రవేశ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని అనుమతించడ మనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతా బ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయ సమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు

మిగతా 2లో...

## కాంగ్రెస్‌ది గడీ బేడీల పాలన

● అసైన్డ్ భూములకు పట్టాలివ్వాలి ● అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు : మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ● పరిగి వెళ్తుండగా అప్పా జంక్షన్ వద్ద బీఆర్ఎస్ నేతల అరెస్ట్ ● కొద్దిసేపు హైడ్రామా, శంషాబాద్ పీఎస్‌కు తరలింపు



**గండిపేట,ఏప్రిల్ 07 :** రేవంత్‌రెడ్డి పాలన అంటే గడీ, బేడీల పాలన అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్ రావు విమర్శించారు. పేదల భూములపై రాబందులా రేవంత్‌రెడ్డి వాలుతున్నాడని విమర్శించారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన అసైన్డ్ భూములకు పట్టాలివ్వాల్సింది పోయి గుంజుకుంటా రా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో ఇండస్ట్రీయల్ కారిడార్‌లో భాగంగా భూములు కోల్పోతున్న రాపోలు, కాడ్లాపూర్ రైతులను పరామర్శించడానికి బీఆర్ఎస్ నేతలు మంగళవారం ఉదయం కోకాపేటలోని హరీశ్‌రావు

మిగతా2లో...

## అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక



2లో

# తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు శాంతి గీతం వినిపిస్తోంది. దశాబ్దాల కాలంగా మావోయిస్టులకు అడ్డాగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోంది. తెలంగాణలో మావోయిజం పూర్తిగా అంతరించిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. 'ఫేస్ టు ఫేస్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కర్రెగుట్టల వంటి మారుమూల ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితులను వివరించారు. ఒకప్పుడు దట్టమైన అడవుల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టుల ఉనికి ఇప్పుడు తెలంగాణలో లేదని డీజీపీ స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ విజయవంతం కావడంతో పాటు, కీలక నాయకత్వం , సైన్యాధ్యక్షులు సైతం బయటకు రావడంతో ఆ వ్యవస్థ పూర్తిగా కొలాప్స్ అయిందని ఆయన పేర్కొన్నారు.

ఇప్పుడు ఈ ప్రాంతాలు నక్సల్ రహిత జోన్లుగా మారాయని, ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని తెలిపారు. గతంలో కనీస సౌకర్యాలు లేకపోవడమే నక్సలిజం పెరగడానికి ప్రధాన కారణమని గుర్తించిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ లోటును భర్తీ చేస్తోంది. బాహ్య ప్రపంచంతో సంబంధం లేని కర్రెగుట్టల వంటి ప్రాంతాలకు ఇప్పుడు బిటి రోడ్ల నిర్మాణం జరుగుతోంది. దీనివల్ల ఆదివాసీలకు రవాణా సౌకర్యం మెరుగుపడింది. అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లడానికి గ్రామస్తుల కోసం ప్రభుత్వం ఒక ఆటో , టూ వీలర్ను కమ్యూనిటీ వాహనాలుగా అంద జేసింది. గతంలో 12-13 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి ఇప్పుడు తొలగిపోయింది. ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేని మారుమూల ఇళ్లకు సోలార్ కందిళ్లను పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం చీకట్లన ు తొలగిస్తోంది. కనీసం ఆధార్ కార్డులు, ఓటు హక్కు వంటి కనీస గుర్తింపు కూడా లేని ఆదివాసీలకు ఇప్పు డు అన్ని ప్రభుత్వ ఫలాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ బాస్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్య టించారు. ఈ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని, అటవీ వనరులను కాపా డుకుం టూనే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని డీజీపీ భరోసా ఇచ్చారు. తుపాకీ గొట్టం ద్వారా కాకుం డా, అభివృద్ధి ద్వారానే మార్పు సాధ్యమని తెలంగాణ ప్రభు త్వం నిరూపిస్తోంది. కర్రెగుట్టల వంటి ప్రాంతాల్లో వేసి న రోడ్లు కేవలం రవాణా కోసమే కాదు, ఆ ప్రజల ఉ జ్వల భవిష్యత్తుకోసంవేసిన బాటలు అని చెప్పవచ్చున్నారు.

# శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, ఎంఎం సుందరేశ్, అషానుద్దిన్ అమానుల్లా, అరవింద్ కుమార్, ఆగస్టిన్ జార్జ్ మాసి, ప్రసన్న బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చి ఉన్నారు. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం లేదన్న అంశంతో పాటు మరికొన్ని అంశాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తున్నది. అయితే సుప్రీం ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయంలో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ సమర్థించింది. అయితే ఆ అంశం మత విశ్వాసాలకు చెందుతుందని, మతం పరిధిలోకి వస్తుందని, జుడిషియల్ పరిధిలోకి ఇది రాదని ప్రభుత్వం చెప్పింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. ఏదైనా అశాస్త్రీయ విధానం ఉంటే, దాన్ని శాసనాల ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ప్రతి మతపరమైన విధానాన్ని గౌరవించాలని, ప్రతి అంశాన్ని హుందాతనానికి, శరీర స్వేచ్ఛకు ఆపాదించలేమన్నారు. మసీదుకు వెళ్లినా, గురుద్వారకు వెళ్లినా.. ముఖాన్ని కప్పుకోవాల్సి వస్తుందని, అప్పుడు నా గౌరవాన్ని, హక్కును లాక్కున్నారని అనలేమని తుషార్ మెహతా చెప్పారు.

# కాంగ్రెస్‌ది గడీ బేడీల పాలన

(మొదటి పేజీ తరువాయి)

ఇంటి నుంచి బయలుదేరారు. అయితే అక్కడ బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా మాజీ మంత్రులు పి.సబితారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు పలువురు పరిగి బయలుదేరగా.. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ పరిధిలోని అప్పా జంక్షన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారో తెలియకపోవడంతో బీఆర్ఎస్ నేతలు పోలీసుల కాన్వాయ్‌ని ఫాలో అయ్యారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలను శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సొంత పుచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా కోకాపేట, శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. రాష్ట్రంలో ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్యమని గొప్పగా చెప్పుకునే సీఎం ఏడో గ్యారంటీ ఎక్కడీ అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, ప్రతిపక్ష నాయకులు పోరాటం చేస్తుంటే పోలీసులను పెట్టి దౌర్జన్యంగా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల గురించి మాట్లాడితే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారనీ, ఇప్పుడు రైతులను కలవకుండా నిర్బంధాలు పెడుతున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట భూములను లాక్కొని పరిశ్రమలు ఏర్పాటు చేయడం ఏమిటనీ ప్రశ్నించారు. రైతులతో మాట్లాడటానికి, వారికి భరోసా కల్పించడానికి వెళు ంటే మార్గమధ్యలో అరెస్టు చేశారని తెలిపారు. రేవంత్‌రెడ్డి దౌర్జన్యాలను ఎదుర్కొంటామని, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రెండు, మూడు పంటలు పండే భూముల్లో చేపట్టిన బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నోటిఫికేషన్ వెనక్కి తీసుకునే వరకూ తమ పార్టీ రైతుల తరపున పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ఇలాక అని, అక్కడ పచ్చని వ్యవసాయ భూములను గుంజుకోవడం దారుణమని అన్నారు. అధికారంలోకి రాకముందు పోడు భూములకు, అసైన్ భూములకు పట్టాలిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రజా పాలన పేరుతో పేదల భూములను లాక్కోవడం సరికాదన్నారు. పిచ్చోడి చేతికి రాయి ఇచ్చినట్టు రాష్ట్రంలో సీఎం పాలన సాగుతోందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీల భూములను వారికి దక్కకుండా చేయడం బాధాకరమన్నారు. కోహెడ వ్యవసాయ మార్కెట్‌కు కేటాయించిన స్థలంలో కాదని మరో చోట మార్కెట్ యార్డు నిర్మిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 2016 నుంచి కోర్టులో కేసు ఉన్న స్థలాన్ని మార్కెట్‌యార్డుకు కేటాయించి, ప్రభుత్వ స్థలాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడం సరికాదని తెలిపారు. కోహెడ మార్కెట్ యార్డు విషయంలో తాము చెప్పిన విషయాన్నే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఈ రోజు చెప్పారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల భూములను లాక్కోవడమే పనిగా పెట్టుకుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పేదల భూములు వారికే దక్కేలా పోరాడుతామని స్పష్టం చేశారు.

# యూరియాను శాస్త్రీయంగా వాడాలి

(మొదటి పేజీ తరువాయి)

పెరుగుతాయని తెలిపారు. ఇప్పుడు పంటల కోతల సమయం వచ్చిందని, రైతులు కోతల అనంతరం వచ్చే పంట వ్యర్థాలను కాల్చవద్దని అన్నారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా.. ఈ రోజు నిర్వహించి రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి సచివాలయం నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడిన మంత్రిగారు.. యూరియా యాప్ మరియు యూరియా వినియోగం వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతునేస్తం కార్యక్రమంలో రైతులు అధికంగా పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. యూరియా యాప్ పై రైతుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ తో లైన్లలో నిలబడే బాధ తప్పిందని, ఇంట్లో నుంచే యూరియాను బుక్ చేసుకోని, ఉచిత సమయంలో తెచ్చుకునేందుకు వీలు కలిగిందని, దీంతో సమయం వృథా కాకుండా ఉందని రైతులు యూరియా యాప్ ని కొనియాడారు. భవిష్యత్తులో కూడా యూరియా యాప్ తోనే యూరియా అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని రైతులు కోరారు. రైతుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని, రైతుల అభిప్రాయాల మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రిగారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధిక యూరియా వాడకం ద్వారా వచ్చే అనర్థాలను రైతులకు మంత్రి వివరించారు. రైతులు తాము పండించే అన్ని పంటలలో పామాయిల్ పంటను కూడా వేయవచ్చని, పామాయిల్ పంటను వేసి కూడా వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. రైతులందరు పామాయిల్ పంటను వేసినట్లయితే స్థిరమైన అధిక ఆదాయం పొందే వీలుంటుందని అన్నారు. సచివాలయంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, సర్పంచ్ లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రతిపాదించిన డంపింగ్ యార్డు పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.

# అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

**సూర్యాపేట,ఏప్రిల్ 07:** అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర సరిహద్దుల్లో ధాన్యం ఎగుమతులు, దిగుమతులపై కట్టుదిట్టమైన నిఘా ఉంచామని స్పష్టం చేశారు. ఈ రబీ సీజన్‌లో 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ఉందని తెలిపారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు తమ ప్రభుత్వం సన్నద్ధమైందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8,251 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. అందుబాటులో 16 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయని తెలిపారు. అంతకుముందు హుజూర్ నగర్ రామస్వామి గట్టు సమీపంలో ఐటీ కాలేజీతో పాటు మోడల్ కాలనీ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో 116 ఎకరాల్లో నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్ల మోడల్ కాలనీ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తాయని చెప్పుకొచ్చారు. కాలనీ నిర్మాణానికి రూ.125 కోట్లు ఖర్చు, అదనంగా రూ.20 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఎలాంటి పైరవీలకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. మొదటి విడతలో 1500 మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులో మోడల్ కాలనీ ప్రారంభోత్సవం జరుగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



# వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణంతో పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇక తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండగా, సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించారు. రైతులు, ప్రయాణికులు సైతం వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పిడుగులు తాటి చెట్లు, విద్యుత్ స్తంభాల మీద ఎకువగా పడుతుంటాయి. కాబట్టి వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద, ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో ఉండకూడదు. ఒక్కోసారి పిడుగు పడ్డ ప్రదేశంలోనే మరోసారి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ ప్రాంతానికి వెళ్లకూడదు. వర్ష సూచన ఉన్నప్పుడు గొడుగులపై ఇనుప బోర్డులు, కెమెరాలు, సెల్‌ఫోన్లు దగ్గర ఉంచుకోక పోవడం చాలా మంచిది. పశువులను గుడిసెలు, కొట్టాలు, షెడ్లలో కట్టివేయాలి. చెట్ల కింద ఉంచొద్దు. ఉరుములు, మెరుపులతో వర్షం పడినప్పుడు రైతులు పొలాల వద్ద ఉండకూడదు.

# ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

**వాషింగ్టన్,ఏప్రిల్ 07 :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు.

# ఆ లెక్కలతో మాకు సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. దీనిపై మళ్లీ సీఎం రేవంత్‌రెడ్డి మరో లేఖ రాసారు. అనేక రాష్ట్రాల సీఎంలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈడీ, సీబీఐలతో వేధిస్తున్నదనీ, కానీ కేరళం సీఎం జోలికి వెళ్లట్లేదంటూ పినరయి విజయన్ ప్రభుత్వ నిజాయితీని శంకిస్తూ ఆ లేఖలో రాసుకొచ్చారు. కేరళంలో పంచాయతీరాజ్ వ్యవస్థ విజయానికి కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కరుణాకరన్, ఉమెన్ చాందీల కృషే కారణమంటూ ఆ క్రెడిట్‌ను తమపార్టీ ఖాతాలో వేసుకొనే ప్రయత్నం చేశారు.కేరళంలో ఉపాధి లేక యువత విదేశాలకు వెళ్తున్నారని విమర్శించిన ఆయన, విదేశీ మారకద్రవ్యం రూపంలో దేశానికి వస్తున్న సంపదను విస్మరించే ప్రయత్నం చేశారు. తెలంగాణలో మాదిరే అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ నియామకాలు, స్వీయ ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం వంటివి కేరళంలో అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. అయితే సీఎం రేవంత్‌రెడ్డిది అబద్ధాలతో కూడిన వితండవాదం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వీడియో సందేశం విడుదల చేసిన విషయం తెలిసిందే.

# ముగిసిన ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

రిపోర్టును విడుదల చేసింది. సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్డీఎఫ్ గత దశాబ్ద కాలంగా కేరళంలో అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. 2021 ఎన్నికలలో ఎల్డీఎఫ్ 99 స్థానాలలో విజయం సాధించి వరుసగా రెండోసారి అధికారాన్ని చేపట్టింది. 1977 తర్వాత ఆ రాష్ట్రంలో ఏ పార్టీ లేదా కూటమి వరుసగా రెండుసార్లు విజయం సాధించడం అదే మొదటిసారి. కాగా అసోంలో 126, కేరళంలో 140, పాండిచ్చేరిలో 30 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. అసోంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య ముఖాముఖి పోటీ జరుగుతోంది. 2021 ఎన్నికలలో ఆ రాష్ట్రంలో బీజేపీ విజయం సాధించింది. ప్రచారం ముగుస్తుండడంతో వివిధ పార్టీలకు చెందిన అగ్రనేతలు ఓటర్లను ఆకట్టుకునేందుకు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. తమిళనాడులో ఈ నెల 23న ఒకే విడతలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. పశ్చిమబెంగాల్‌లో ఈ నెల 23, 29 తేదీలలో రెండు దశలుగా పోలింగ్ జరుగుతుంది. అన్ని రాష్ట్రాలలోనూ వచ్చే నెల 4న ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలు ప్రకటిస్తారు.

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎంను నమ్మొద్దు

**హైదరాబాద్, ఏప్రిల్ 07 :**తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న వాదన, ప్రచారమంతా అబద్ధమనీ, ఆయన పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ జాగతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేరళం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్ వేదికగా ఆమె ఇంగ్లీషులో వీడియో సందేశాన్ని విడుదల చేశారు. కేరళం సీఎం విజయన్ నేతత్వంలోని వామపక్ష ప్రభుత్వ పాలన అద్భుతంగా ఉందనీ, ఆ పాలనను కొనసాగించేలా ఎల్డీఎఫ్‌కు, విజయన్‌కు ఓటు వేయాలని ఆమె కోరారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మరేదీ అమలు చేయలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ కేరళం ప్రజల్ని మోసం చేస్తుందన్నారు. తెలంగాణలో హామీలిచ్చారే తప్ప, ఉద్యోగాలు, రైతులకు బోనస్, వద్ధులకు పింఛన్, బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వలేదని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ చరిత్ర అంతా అవినీతి, మోసంతో కూడుకుని ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఏటీఎం సెంటర్‌గా మార్చుకుందనీ, ఇక్కడి అవినీతి సొమ్ముతో రేవంత్‌రెడ్డి కేరళం వస్తున్నారని విమర్శించారు. "స్వేచ్ఛాయుతమైన ఆలోచనలు బతకాలి. లెఫ్ట్ ప్రభుత్వం కొనసాగాలి. విజయన్ పాలన అద్భుతంగా ఉంది. తెలంగాణ సీఎంను నమ్మొద్దు. ఆయన వాదన, ప్రచారమంతా అబద్ధమే. లెఫ్ట్‌కు, విజయన్ కు ఓటు వేయండి" అని కవిత కేరళం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. త్వరలో తెలంగాణలో నూతన రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్నట్టు ఆమె ప్రకటించారు.

## పిల్లల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం
### చందన పాఠశాలలో దంత పరీక్ష చికిత్స శిబిరం





**చౌటుప్పల్, ఏప్రిల్ 07,(వార్త పత్రిక) :**చందన స్కూల్ చౌటుప్పల్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా దంత పరీక్ష చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని చౌటుప్పల్ పురపాలక చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు.స్కూల్ ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు దంత వైద్యుడు డా.పాశం శివకుమార్ దంత పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పురపాలక సభ్యులు పాక చిరంజీవి ప్రసంగించారు.పిల్లల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం అని మోగుదాల రమేష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో పురపాలక చైర్ పర్సన్ మోగుదాల పావని మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయాలని జ్ఞానేంద్రియాల ఆరోగ్యం కోసం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.మంచి ఆరోగ్య అలవాట్లు పిల్లలకు నేర్పించాలని తెలియజేశారు.విశ్రాంత అధ్యాపకుడు నాగభూషణం రిటైర్డ్ సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు పూర్వ మండల ప్రాదేశిక నియోజకవర్గం శంకర్, స్కూల్ డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్ ,వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కే స్వప్న, పద్మ అర్చన,గీత, జగదీశ్వరి,స్వప్న,లావణ్య, దీప, తేజ, ఉష, సంధ్యారాణి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## గాంధీ సర్కిల్ అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే అమిలినేని

**- ఎమ్మెల్యే అమిలినేని రాకతో రూపు రేకలు మారనున్న కళ్యాణదుర్గం గాంధీ చౌక్**



**వార్తాపత్రిక ప్రతినిధి కళ్యాణదుర్గం :**అభివృద్ధికి దూరంగా ఉన్న కళ్యాణదుర్గం పట్టణం రూపు రేకలు మార్చడంలో ఎమ్మెల్యే అమిలినేని సురేం ద్ర బాబు మార్క్ కన్పిస్తోంది..ఇప్పటికే స్వంత నిధులతో భక్త కనకదాసు సర్కిల్, వాల్మీకి సర్కిల్ సర్వాంగా సుందరంగా రూపొం దుతుండగా నేడు పట్టణంలోని ప్రధాన కూడలి గాంధీ సర్కిల్లో అభివృద్ధికి శ్రీకారం చుట్టా రు..మహాత్ముడి విగ్రహం స్థానంలో నూతన విగ్రహం ఏర్పాటుతో పాటు, పక్కనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకోసం ఆమరణ దీక్ష చేసి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయబోతున్నారు..సర్కిల్ కూడా మరింత సౌకర్యంగా, సర్వాంగా సుందరంగా తయారు కాబోతోంది తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆర్యవైశ్య సోదరులు ప్రత్యేక పూజలు చేసి గాంధీ విగ్రహాన్ని తొలగించి అభివృద్ధి పనులు చేపట్టారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలి
### కరంటోతు రాజు నాయక్ సర్పంచ్



**చౌటుప్పల్, ఏప్రిల్ 07,(వార్త పత్రిక);**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని చౌటుప్పల్ మండలం ఎనగండి తండ సర్పంచ్ కరంటోతు రాజు నాయక్ అన్నారు.మంగళవారం గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించి మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ కలిగిన,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం,యూనిఫాం ప్రభుత్వం అందిస్తోందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాధానోపాధ్యాయులు కే. లింగా రెడ్డి,ఉపాధ్యాయురాలు అఖిల,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మమత,అంగన్వాడీ టీచర్లు హంస,దనమ్మ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే లక్ష్యం

**- ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం**
**- చించోడులో అవగాహన ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ ప్రవంతి**





**వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్07:**ప్రజలందరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని, రోగాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ప్రవంతి పిలుపునిచ్చారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం చించోడు గ్రామ వీధుల్లో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ప్రవంతి జెండా ఊపి ప్రారంభించారు. ?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆవిర్భవించిన రోజును పురస్కరించుకొని ప్రతి ఏటా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ ఏడాది టుగెదర్ ఫర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్ అనే ఇతివృత్తంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. చికిత్స కంటే ముందస్తు జాగ్రత్తలే మిన్న అని, ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తల సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ?హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఆరోగ్యమే మహాభాగ్యం, అయోడిన్ లేని ఉప్పు- ఆరోగ్యానికి ముప్పు, మత్తు పదార్థాలు మానుకో- జీవితం సుఖవంతం చేసుకో అంటూ నినాదాలు చేస్తూ గ్రామ ప్రజలను చైతన్య పరిచారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ.. సమతుల్య ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, రోజుకు 8 గంటల నిద్ర, తగినంత నీరు తాగడం వంటి చిన్న చిన్న మార్పుల ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని వివరించారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా, మెడిటేషన్ వంటివి అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, చంద్రకళ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, హైస్కూల్ పి.ఇ.టి చంద్రశేఖర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణకు 'జలధార' ఉద్యమం

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**- రాష్ట్ర వ్యాప్తంగా వంద రోజుల కార్యాచరణ**
**- కాలువలు, చెరువుల్లో పూడికతీతలు, మరమ్మతులు**
**- ప్రతి ఎకరాకూ నీరందిస్తాం**
**- నీటి బొట్టుతో సంపద సృష్టి.. ఇదే చంద్రబాబు లక్ష్యం**
**- అమరావతిపై విషం కక్కుతున్న జగన్**
**- ఇది తప్పు అన్నందుకు పెట్రేగిపోతున్న జగన్ బ్యాచ్**
**- మీడియా సంస్థలు, ప్రజలపై వైసీపీ దాడులు గర్హనీయం**
**- చూస్తూ ఊరుకునేది లేదు : మంత్రి సవిత హెచ్చరిక**





**వార్తాపత్రిక,ప్రతినిధి అనంతపురం :**నీటితోనే సంపద సృష్టించొచ్చాలనేది సీఎం చంద్రబాబు సంకల్పమని, అందుకనే ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో జలధార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, సాగునీటి కాలువల్లో పూడికతీత, మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులను ఈ కార్యక్రమంలో చేపట్టనున్నారు. రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలకు రైతులు, సాగునీటి సంఘాల భాగస్వామ్యంతో కలిసి వంద రోజుల ప్రణాళికలను రూపొందించారన్నారు. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం చాలకూరు గ్రామం సమీపంలోని చెరువులో సోమవారం ఏర్పాటు చేసిన జలధార కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో నీటి సంరక్షణకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నీటి సంరక్షణకు 100 రోజుల పాటు జలధార ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యాచరణ ద్వారా రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలతో ప్రతి ఎకరాకూ సాగునీరందించాలన్నది ప్రధాన ఉద్దేశమన్నారు. వంద రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, సాగునీటి కాలువల్లో పూడికతీతలతో పాటు మరమ్మతులు, ఇంకుడు గుంతలు తవ్వుతామన్నారు. ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంచడం, తక్కువ నీటితో ఎక్కువ పంట పండించే విధానాన్ని (డ్రిప్ ఇరిగేషన్) ప్రోత్సహించడం, చెరువుల్లోని మట్టిని పొలాలకు తరలించడం, పంట కుంటల నిర్మించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నీటి సంరక్షణను ఉద్యమం చేపట్టామని, రైతులు, సాగునీటి సంఘాల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ ఉద్యమం చేపట్టామన్నారు. రాష్ట్రాన్ని కరవు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వం ప్రధాన ఉద్దేశమన్నారు.

అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదించడం, ఆ వెంటనే రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో జగన్, ఆయన పార్టీ నేతలుసహించలేకపోతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. మావిగన్ అంటూ అమరావతిపై జగన్ మరోసారి విషం కక్కారన్నారు. రాజధానిపై పూటకో మాట, గంటకో మాట ఆడుతుండడంతో ప్రజలు జగన్ పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారన్నారు. అమరావతిపై కుట్రలు పన్నడం తప్పు అని చెప్పడంతో, వైసీపీ బ్యాచ్ సహించలేకపోతోందన్నారు. మీడియా సంస్థలపైనా, ప్రజలపైనా దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. ప్రజాభీష్టానికి అనుగుణంగా వ్యవహరిం చాల్సిందిపోయి, జగన్, ఆయన అనుచరులు చేస్తున్న దౌర్జన్యాలను, దాడులను చూస్తూ ఊరుకునేది లేదని మంత్రి సవిత హెచ్చరించారు.జలధార కార్యక్రమం అనంతరం చెరువు పక్కనే ఉన్న వేరు శనగ పంట భూములను మంత్రి సవిత పరిశీలించారు. ఎంతమేర సాగు చేశారు... పంట దిగుబడి గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకొంటున్నారన్నారు. అన్నదాత సుఖీభవ నిధులతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందజేస్తున్నారన్నారు. రూ.30 వేల కోట్లతో రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నారని, రాయసీమలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు వెచ్చిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. కూటమి ప్రభుత్వ పాలనపై రైతులు సంతృప్తి వక్తంచేయడంతో మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క పూజారి సిద్దబోయిన రానా రమేష్ కుటుంబానికి అండగా ఉన్న మంత్రీ వర్యులు సీతక్క

**- మంత్రి సీతక్కపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న స్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబుపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్న మేడారం మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్**
**- మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల గద్దెల వద్ద ప్రమాదానికి గురైన పూజారి సిద్ధబోయిన రమేష్ కుమారుడు యువన్ పరామర్శించిన మంత్రి సీతక్క తన సొంత ఖర్చులతో వైద్యం చేయిస్తానని హామీ ఇచ్చారు**



**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :**మేడారంలో సీసీ రోడ్స్ మరియు అక్కడ జరిగిన వివిధ రకాల అభివృద్ధి పనులు కనిపించలేదా అని ప్రశ్నిస్తున్నాంబిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తప్పుడు సమాచారంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు బిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం మంత్రి సీతక్కపై అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించబోమని అన్నారుకేటీఆర్ మేడారం వస్తున్నారని 10 వేల మందికి భోజనాలు ఏర్పాట్లు చేస్తానని 2 వేల మందికి భోజనాలు ఏర్పాటు చేసి డబ్బులు మిగిలించుకున్న గత చరిత్ర మీది బిఆర్ ఎస్ పార్టీ పదేండ్ల అధికారంలో ఉన్నప్పుడు ఏం అభివృధి చేశారో ప్రజలకు వివరించాలిసోషల్ మీడియాలో అబద్ధాలను ప్రచారం చేస్తూ నీచ రాజకీయాలు చేస్తూ పూట గడుపుతున్న పింకీ మీడియామేడారంలో ఇంకా వర్క్ జరుగుతున్నవి పిల్లవాడు ప్రమాదవశాత్తు స్టోన్స్కు తగిలిందుమేడారం జాతర మొదలైనప్పటి నుంచి ఆదివాసీల ఆరాధ్య దైవం వనదేవతల కీర్తి ప్రతిష్ఠతలను దెబ్బతీయడం కోసం మీరు విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రజలు తిరస్కరించారుమేడారంలో అభివృద్ధి పనులు జరిగినప్పటి నుంచి నిత్యం అసత్య ప్రచారాలు చేస్తున్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్షణ్ బాబు మీ వైఖరి మార్చుకోవాలన్నారునిజాయితీ గల అభివృద్ధికి మారుపేరు మంత్రి సీతక్కపై అసత్య ప్రచారాలు చేస్తే సహించబోమని అన్నారుస్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారు గుడి ప్రాంగణంలో మిగిలిన పనులను పూర్తి చేస్తున్నారు అది తెలియక అసత్య ప్రచారాలు చేయడం సిగ్గు చేటుములుగు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కోసం నిత్యం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి మంత్రి సీతక్కపై అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అనా న్నరు ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడుతున్న వ్యక్తి మంత్రి సీతక్క పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబానికి మంత్రి సీతక్క అన్ని విధాలుగా అండగా ఉంటామని పూర్తి బాధ్యతగా హామీ ఇచ్చారు సమ్మక్క తల్లి పూజారి సిద్దబోయిన రానా రమేష్ స్వయంగా మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా మంత్రీ సీతక్క ఉన్నారని దీనిని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు రాజకీయం చేయొద్దని అన్నారుఇకనైనా మంత్రి సీతక్కపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చ రించిన మేడారం మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్ మేడారం

# విలీన గ్రామాలలో ఉపాధి పనులు కల్పించాలి

**- ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి**
**- తెలంగాణ వ్యవసాయ కార్మిక గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య**




**వార్త పత్రిక :-మహబూబాబాద్** :గ్రామీణ ఉపాధి హామీ పనులను మహబూబాబాద్ మున్సిపాలిటీ విలీన గ్రామాలలో ఉపాధి పనులు కల్పించి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 7 మంగళవారం రోజు రజాల్పేట లో జరిగిన వ్యవసాయ కూలీల సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ మౌబాద్ మున్సిపాలిటీ పరిధిలో భారీ చిన్నతర పరిశ్రమలు లేకపోవడం వల్ల విలీన గ్రామాల్లోని వ్యవసాయ కూలీలు ఉపాధి పనులు లేక హైదరాబాదు విజయవాడ సుదూర ప్రాంతాలకు వలస వెళుతున్నారని రెక్కల కష్టం మీద ఆధారపడిన కూలీలకు ఉపాధి పనులు కల్పించే ఆదుకోవాలని కోరారు భూమిలేని వ్యవసాయ కార్మిక గ్రామీణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏట 12 వేల రూపాయలు ఇవ్వాలని అర్హులైన వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు నేత గీత కార్మికులకు కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని పాత పెన్షన్స్ వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను పెంపు చేయాలని ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రజాల్పేట గ్రామ కూలీలు వర వెంకటేశ్వర్లు పగిళ్ల యాకమ్మ గజ్జల యాకమ్మ దొంగరి ఉమా రామ నర్సయ్య ఉష యాకమ్మ కనకయ్య వీరయ్య భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకొండూరు గ్రామంలో అక్రమంగా అమ్ముతున్న మద్యం పట్టివేత



**చౌటుప్పల్, ఏప్రిల్ 07,(వార్త పత్రిక);**చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ కి చెందిన నరేష్ ,సీతారామరెడ్డి కలిసి పెట్రోలింగ్ డ్యూటీ నిర్వహిస్తుండగా చిన్నకొండూరు గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది.వెంటనే ఒక కిరాణా దుకాణాన్ని తనిఖీ చేయగా క్రింది మద్యం సీసాలు కే ఎఫ్ బీర్ 650 మి.లీ 22 సీసాలు,రాయల్ స్టాగ్ 750 మి.లీ 01 సీసా,సిగ్నేచర్ 180 మి.లీ 03 సీసాలు,రాయల్ స్టాగ్ 180 మి.లీ 02 సీసాలు లభించాయి.ఆ వ్యక్తిని ప్రశ్నించగా,తన పేరు వూర కర్ణాకర్ 44 సంవత్సరాల వయస్సు తండ్రి పేరు అంజనేయులు,వృత్తి వ్యాపారం, జాతి వైశ్య చిన్నకొండూరు గ్రామం,చౌటుప్పల్ మండలం అని వివరాలు తెలిపాడు.పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారుద

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

**- బి ఆర్ ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద**



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పుప్పాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్‌లో మంగళవారం పుప్పాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మల్లారెడ్డి నర్సింగ్ ఇన్స్టిట్యూషన్స్ సహకారంతో ఉచిత మెడికల్, హెల్త్ క్యాంప్ నిర్వహించారు.

ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో పుప్పాల ఫౌండేషన్ వంటి సంస్థలు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మల్లారెడ్డి నర్సింగ్ ఇన్స్టిట్యూషన్ విద్యార్థులు డెంగ్యూ వ్యాధిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం ప్రజల్లో చైతన్యం పెంచేందుకు దోహదపడుతుందని తెలిపారు. డివిజన్ ప్రజలందరూ ఇలాంటి శిబిరాలను వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం సమగ్ర ఆరోగ్య విధానాలు అమలు చేయడంలో విఫలమైందని, కనీస సదుపాయాలు కూడా అందించలేకపోతున్నదని విమర్శించారు. ప్రజల సంక్షేమం కోసం సేవ చేయడం బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, ఉపాధ్యక్షులు మధుమోహన్, ఫిరోజ్, మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి, బషీరుద్దిన్, ముకుందరావు, సాజిద్, సత్యనారాయణ, రవి, వరప్రసాద్, ప్రశాంత్, రవితేజ, లక్ష్మీనారాయణ, బద్రప్ప, రమణరెడ్డి, సంజీవ్ రెడ్డి, అనిల్, లావణ్య, అశోక్ తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ఆర్కే వాకర్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ర్యాలీ
## ఆరోగ్యం కోసం ఐక్యంగా ఉండండి

**- మరిపెడ ఎస్సై వీరభద్ర రావు**



**వార్త పత్రిక :- మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ పురపాలక కేంద్రంలోని మరిపెడ పోలీస్ శాఖ ప్రజలకు మరింత దగ్గర కావాలని ఉద్దేశంతో మరిపెడ పురపాలక ఆర్కె వాకర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ కార్గిల్ సెంటర్ నుంచి రాజీవ్ గాంధీ స్టాచు వరకు ఘనంగా నిర్వహించారు. మరిపెడ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్యం కోసం ఐక్యంగా ఎదగాలని ఏప్రిల్ 7న జరుపుకునే ప్రపంచ ఆరోగ్య దినోత్సవానికి అండగా నిలవండి. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా మరిపెడ ఎస్సై వీరభద్రరావు, కోటేశ్వరరావు, మంగళవారం మాట్లాడుతూ. ఆర్కె వాకర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున వారికి అభినందనలు తెలుపుతూ,2026 ప్రపంచ ఆరోగ్య దినోత్సవానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యం కోసం ఏకమవుతాం రోజు వారీగా ఒక గంట సేపు వ్యాయామం చేద్దాం, ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యానికి మించింది ఏదీ లేదని వ్యాయామం చేయడం వలన మనకు ఎటువంటి ఒత్తిడి లేకుండా మన పని మనము చేసుకోవడం వలన ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉంటుందని,ఆరోగ్య కార్యకర్తలు ఇంకా రోజువారీగా అధిక సంఖ్యలో పాల్గొనాలి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ప్రజల ఆరోగ్యంపై విశ్వాసాన్ని పునర్దిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వాకర్స్ అసోసియేషన్స్ మరియు సన్రైస్ ట్రైకర్స్ క్రీడాకారుడు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం హన్మంత్ రెడ్డి



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చెక్కులను అందించారు.

గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు చికిత్స ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో హన్మంత్ రెడ్డిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేయించారు.

ఈ సందర్భంగా సూరారం కాలనీకి చెందిన ఎస్. అన్నపూర్ణకు రూ. 45,000, గురుమూర్తి నగర్‌కు చెందిన మహమ్మద్ అజరుద్దీన్‌కు రూ. 50,000, లాల్ బహదూర్ నగర్‌కు చెందిన గెహ్లావుట్ ఘనశ్యామ్‌కు రూ. 60,000, సుభాష్ నగర్‌కు చెందిన కర్రోలు భారతికు రూ. 60,000, వెంకటేశ్వర కాలనీకి చెందిన బొంతి కుమారికు రూ. 60,000, కృషి కాలనీకి చెందిన ముక్కర్ల హరీష్‌కు రూ. 37,500, షాపూర్ నగర్‌కు చెందిన గార్దస్ జ్యోతికు రూ. 60,000 చొప్పున చెక్కులు అందజేశారు.

ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, రషీద్, సంజీవరెడ్డి, బేకు శ్రీనివాస్, బైరి ప్రశాంత్ గౌడ్, కొలన్ జీవన్ రెడ్డి, బుయ్యని శివ, సంతోష్ ముదిరాజ్, సంపంగి వెంకటేష్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# పంతంగి గ్రామానికి బస్సును పునః ప్రారంభించాలి



**చౌటుప్పల్, ఏప్రిల్ 07,(వార్త పత్రిక);**చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి దిల్సుఖ్నగర్ నుండి 555 నం" గల బస్సు సర్వీసును కోనసాగించడం జరుగుతుంది. ఇట్టి బస్సు వలన గ్రామంలో ఉన్న ప్రజలు ఉపాధి ఉద్యోగరీత్యా హైదరాబాద్ కు వివిధ గ్రామాలకు వెళ్ళడం గ్రామంలో ఉన్న విద్యసభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు. మరియు రైతులకు. వ్యాపారస్తులకు ఉపయోగకరంగా ఉన్నది. ఆకారణంగా ఈ బస్సును నిలిపివేయటం వల్ల గ్రామ ప్రజలు తవఇబ్బందులు ఎదుర్కోకోరటున్నారు. కావున ప్రజల సౌకార్యార్థం బస్సును పునః ప్రారంభించాలని ఆర్టీసీ రిజనల్ మెనెజర్ నల్గొండ జిల్లా ఆర్ఎం వివరణ.555 బస్సు అది సిటీ బస్సు మన డిపోకు సంబంధించినది కాదు అయినప్పటికీని ప్రజా రవాణా సౌకర్యము మా యొక్క ముఖ్య లక్షణం కాబట్టి సాధ్యాసాధ్యాలను పరిశీలించి వారికి బస్సు ఏర్పాటు చేయడము జరుగుతుందని వారు సుముఖత వ్యక్తపరిచారు. ఉప సర్పంచ్ సదానందం వార్డు సభ్యులు సప్పిడి లింగారెడ్డి,గుండెపురం ప్రతిభ నరేష్,గాడిదల శ్వేత ప్రవీణ్, బండ శేఖర్,బొమ్మని రాజశేఖర్,బాతరాజు వెంకటేష్ తదితరులు వినతి పత్రం ఇవ్వడం జరిగినది

# ఆదివాసి గూడలో వడ్డీ వ్యాపారుల ఆగడాలు

**- కోట్ల రూపాయల అప్పు చూపిస్తూ ఆదివాసి రైతుల రక్తం తాగుతున్న వైనంపై శ్రమ దోపిడీపై తుడుం దెబ్బ క్షేత్ర పర్యటన వివరాలు సేకరణ**
**- 1960 వడ్డీ వ్యాపారం చట్టం ప్రకారం వడ్డీ వ్యాపారాలను వదిలి పెట్టేది లేదు**





**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :**తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మై పతిఅరుణ్ కుమార్జాతీయ అధ్యక్షుడు సుధాకర్ ములుగు జిల్లా తాడ్వాయి మండలముకు

లింగాల గ్రామం మరియు మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం దుబ్బగూడం గ్రామంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ బృందం పర్యటించింది ఇక్కడ వడ్డీ వ్యాపారస్తులు గత 30 ఏళ్లుగా ఆదివాసి రైతులను పంట రుణాలు పేరిట లక్షల రూపాయల చక్రవడ్డీలు చేసి ఒక్కొక్క కుటుంబానికి 30 నుంచి 40 లక్షల రూపాయల అప్పు చూపిస్తూ భూములను ఆక్రమిస్తూ గోస పంచుకుంటున్నారని దానిని నిరసిస్తూ ఈరోజు 1960 వ్యాపారాల చట్టం ప్రకారం ఇది రాజ్యాంగం విరుద్ధని దీనికి బాధ్యులైన వడ్డీ వ్యాపారులు జనగాం రామారావు, సురేష్, రవీన్, పాపారావు సల్లూరి నర్సయ్య చెన్నూరు నర్సయ్య ముదురు కోళ్ల తిరుపతి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొని 1/70 కీ వ్యతిరేకంగా అక్రమంగా నిర్మించుకున్న ఇళ్లను తొలగిస్తూ వారి యొక్క అనుమతులు లేని వ్యాపారాలను కూడ నిలిపివేయాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ బృందం రైతులతో రెండు గంటలపాటు చర్చించినా అంశాలలో అనేక దారుణమైన విషయాలు బయటకు వచ్చాయి ఇక్కడున్న వడ్డీ వ్యాపారులు 366 రూపాయలు ఉన్న యురియా కట్టాను బారువడ్డీ చక్ర వడ్డి పేరీట 2500 లు 1000 ఉన్న కలుపు మందు డబ్బ 2500, 1400 ఉన్న పొటాషియం 2100 ఇలా బారు చక్ర వడ్డీలు కలుపుతున్నారు ఈరకంగా 10 ఎకరాలు ఉన్న రైతులు ఒక ఎకరానికి 6 నుండి ఏడు లక్షలు పెట్టుబడి అవగా అవి అమ్మగా వచ్చిన పైసలు పోను ఇంకా 5 లక్షలు అప్పు గానే చూపిస్తు ఇలా 15 ఏళ్లుగా ఒక్కోక్కరి చక్రవడ్డి నేడు 30 నుండి 40 లక్షలు గా చేశారు అన్నారు ఇక్కడ 90 శాతం కుటుంబాలు వడి వ్యాపారాల తో లక్షల అప్పుల్లో కురుకున్నారని అన్నారు ఒక తల్లి నాకు ముగ్గురు బిడ్డలు అప్పు ఉండగా తండ్రి చనిపోయాడు నా పిల్లల భవిష్యత్ ఎలా నాకు 40 లక్షల అప్పు మిగిలింది అని ఆవేదన వ్యక్తం చేసింది ఇలా ఒక్కొక్కరిది ఒక్కొక కథ

పైసలు కట్టలేని వారి భూములను కుడా అక్రమణ చేసినరు అని తెలిపారు చట్ట వ్యతరేకంగా వడ్డీ వ్యాపరాలు చేస్తున్న వారిపై ఐటీడీఎ ప్రాజెక్ట్ అధికారి జిల్లా కలెక్టర్ స్పందించి ఈ గ్రామాలలో విచారణ జరిపి ఆదివాసీలను వడ్డీ వ్యాపారం పేరిట మోసం చేసిన

వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రైతులను కాపడాలని కోరారు


ఆదివాసీ హక్కుల
పోరాట సమితి తుడుందెబ్బ

# ప్రజా సమస్యల్ని పరిష్కరిస్తా,,,కూన శ్రీశైలం గౌడ్



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజల నుండి పలు సమస్యలపై వినతులను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ స్వీకరించి, తక్షణ చర్యలకు హామీ ఇచ్చారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మంగళవారం షాపూర్ నగర్‌లోని తన నివాసంలో ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా వంటి పలు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు.వినతులను స్వీకరించిన కూన శ్రీశైలం గౌడ్ సమస్యలపై వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కాడ్లాపూర్ రైతులకు అండగా పట్నం నరేందర్ రెడ్డి



**వార్తాపత్రిక గండిపేట్:** కాడ్లపూర్ రైతులకు అండగా నిలిచిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి.ఈ సందర్భంగా రైతులు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొని అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని కాడ్లాపూర్, రాపోల్ గ్రామాల రైతుల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా సేకరించి ఇంటీరియల్ పార్క్ నిర్మాణాలు చేపడితే దీనివల్ల ఎవరికి లాభదాయకమన్నారు.లగచర్లలో ముఖ్యమంత్రి అల్లుడు, పరిగిలో రాం మోహన్ రెడ్డి అల్లుడి కోసమే తప్ప రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్, లకచర్ల సురేష్, జావీద్, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నా ఆరోగ్యం - నా హక్కు... క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యం:ఎమ్మెల్యే కనకయ్య


**-ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం: సులానగర్ పీ హెచ్ సి లో బాలికలకు ఉచిత హెచ్ పి వి వ్యాక్సిన్ పంపిణీ**

**-ఖరీదైన వ్యాక్సిన్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది:సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**



**వార్తాపత్రిక:టేకులపల్లి,ఏప్రిల్ 7 :**మహిళా లోకాన్ని పట్టిపీడిస్తున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పేర్కొన్నారు.మంగళవారం'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం'పురస్కరించుకుని,సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 ఏళ్లు నిండి 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్(హెచ్ పి వి)వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన'నా ఆరోగ్యం - నా హక్కు'అనే నినాదానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్య రక్షణపై అవగాహన కలిగి ఉండాలన్నారు."రోగం వచ్చాక చికిత్స కంటే,రాకుండా జాగ్రత్త పడటమే ఉత్తమ మార్గం.క్యాన్సర్ సోకిన వారు పడే శారీరక వేదన,ఆ కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక భారం వర్ణనాతీతం.కీమోథెరపీ,రేడియేషన్ వంటి బాధాకరమైన చికిత్సల కంటే,చిన్న వయసులో వేసుకునే ఈ వ్యాక్సిన్ బాలికలకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది"అని ఆయన వివరించారు.బహిరంగ మార్కెట్లో ఎంతో ఖరీదైన ఈ హెచ్ పి వి వ్యాక్సిన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని,మండలంలోని అర్హులైన బాలికలందరికీ తల్లిదండ్రులు ఈ వ్యాక్సిన్ వేయించాలని ఎమ్మెల్యే కోరారు.ఆరోగ్య విషయంలో ఏమాత్రం తేడా అనిపించినా వెనుకాడకుండా వెంటనే క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి,కోరం సురేందర్,స్థానిక సర్పంచ్ పూల్ బంతి,నాయకులు చేతుల నాగేశ్వరరావు,వైద్యులు కందుల దినేష్,కంచర్ల వెంకటేష్ పాల్గొన్నారు.వీరితో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్
వజ్జ పార్వతి,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ,ఆరోగ్య విస్తరణ అధికారి దేవా,సూపర్వైజర్లు గుజ్జ విజయ,కౌసల్య సింగ్,నాగుబండి వెంకటేశ్వర్లు,ఫార్మసీ ఆఫీసర్ కిరణ్ కుమారి,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫైబర్ అధికంగా లభించే ధాన్యాలు ఇవే.. వీటిని తీసుకుంటే ఎంతో మేలు..



ఆహారంలో ఉండే ఫైబర్ (ఱఅమ్ఖతీఎ ఖీఱఎతీవ) శరీరానికి ఎంతో అవసరమైన పోషక పదార్థం. పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు, పప్పుధాన్యాల్లో ఇది సమృద్ధిగా లభిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపరచడం, వ్యర్థాల తొలగింపు, రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ, కొలెస్ట్రాల్ తగ్గించడం, ఎక్కువసేపు తృప్తిగా ఉంచడం వంటి అనేక ప్రయోజనాలు ఫైబర్ వల్ల లభిస్తాయి. అయితే ఫైబర్ ను చాలా మంది తక్కువగా అంచనా వేస్తారని నిపుణులు చెబుతున్నారు. ధాన్యాలను ఫైబర్ పరిమాణం ఆధారంగా ర్యాంక్ చేస్తూ సరైన ఆహార ఎంపికలు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఫైబర్ పరంగా ధాన్యాలు ఏయే స్థానాల్లో ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.బల్గర్, స్టీల్-కట్ ఓట్స్, పర్ల్ బార్లీ..ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారాల్లో మొదటి స్థానంలో బల్గర్ ఉంది. ఇది అధిక ఫైబర్ కలిగిన సంపూర్ణ ధాన్యం. జీర్ణక్రియకు సహాయపడటంతో పాటు, జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. తక్కువ క్యాలరీలతో ఎక్కువసేపు తృప్తిగా ఉంచి బరువు నియంత్రణకు దోహదపడుతుంది. సాధారణంగా ఉడికించి తింటారు, అయితే వేయించడం, బేక్ చేయడం లేదా రోస్ట్ చేయడం కూడా చేస్తారు. రెండో స్థానంలో స్టీల్-కట్ ఓట్స్ ఉన్నాయి. వీటిని ఐరిష్ ఓట్స్ అని కూడా అంటారు. ఇవి ఫైబర్, స్టార్చ్ అధికంగా ఉండటంతో బరువు తగ్గేందుకు అనుకూలం. వీటిని వండడానికి 15-20 నిమిషాలు పడుతుంది. పాయసం వంటి వంటకాలకు ఎక్కువగా ఉపయోగిస్తారు. అలాగే మూడో స్థానంలో పర్ల్ బార్లీ ఉంది. ఇది బార్లీ గింజలపై ఉన్న బయటి పొరను తొలగించిన రూపం. సూపులు, స్ట్యూలు, రిసొట్టో వంటి వంటల్లో దీన్ని ఉపయోగిస్తారు. దీని టెక్స్చర్ మృదువుగా ఉండటంతోపాటు ద్రవాలను గట్టిపరిచే గుణం ఉంది.క్వినోవా, వైల్డ్ రైస్, బ్రౌన్ రైస్..తర్వాత స్థానంలో క్వినోవా ఉంది. ఇది గ్లూటెన్ లేని ప్సూడో-సిరియల్. చాలా ధాన్యాలతో పోలిస్తే దాదాపు రెట్టింపు ఫైబర్ కలిగి ఉంటుంది. జీర్ణక్రియకు మేలు చేయడంతోపాటు, పూర్తి ప్రోటీన్‌గా పనిచేసి ఆకలి నియంత్రణ, రక్త చక్కెర నియంత్రణలో సహాయపడుతుంది. ఆ తరువాత స్థానంలో వైల్డ్ రైస్ ఉంది. ఇది వాస్తవానికి ఒక గడ్డి విత్తనం. సాధారణ తెల్ల బియ్యంతో పోలిస్తే అధిక ఫైబర్, ప్రోటీన్ కలిగి ఉండటంతో పోషకంగా మెరుగైన ఎంపికగా పరిగణిస్తారు. బ్రౌన్ రైస్ కూడా మంచి ఫైబర్ ఉన్న సంపూర్ణ ధాన్యం. ఇది బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం, రక్త చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం తగ్గించడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది. అలాగే పారా బాయిల్డ్ రైస్ అనేది ప్రాసెసింగ్‌కు ముందు గింజను కొంతవరకు బియ్యం.

# ఆర్టీసీని, ఆర్టీసీ ఆస్తులను పరి రక్షించాలి

**- బస్సు భవన్లో ఏ బ్లాక్ పై ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలి**

**- విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీలకే అవకాశం ఇవ్వాలి**

**- స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సి ఐ టి యు ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ**



**వార్తా పత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 07 :** ఆర్టీసీ ఆర్టీసీ ఆస్తులను పరిరక్షించాలని టి జి ఎస్ ఆర్ టి సి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని మంగళవారం రాజేంద్రనగర్ బస్సు డిపో ముందు ఆర్టీసీ కార్మికులు ఆర్టీసీ పరిరక్షణ దినమును పాటించారు. ఆర్టీసీ కార్మికులు డిమాండ్లతో కూడిన బ్యాడ్జీని ధరించి విధులకు హాజరయ్యారు. ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాజేంద్రనగర్ డిపో కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీని ఆర్టీసీ ఆస్తులను పరిరక్షించాలని అన్నారు. బస్ భవన్ లోని ఏ బ్లాక్ పై ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆస్తులపై చేసిన నిర్ణయం సరైన విధంగా అమలు చేయాలని కోరారు. విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీలకే అవకాశం ఇవ్వాలని అన్నారు. కార్మికులను ఇతర జిల్లాలకు బదిలీ కోసం దరఖాస్తులు పెట్టుకోవాలని కార్మికులను కోరుచున్నారని . కావున డ్రైవర్ మెకానిక్ ల బదిలీల ప్రక్రియను ఆపాలని కోరారు. కార్మికుల ట్రాన్స్ఫర్స్, రి క్యాటగి రైజేషన్ చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులపై విపరీతమైన పనిభారాన్ని పెంచి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని కార్మికులపై పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితులలో సమాచారమిచ్చి డ్యూటీలకు రాని యెడల అట్టి దినమును కార్మికుల కు ఆబ్సెంట్ వేసి కార్మికులకు ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్నారన్నారు . కావున కార్మికులకు తప్పనిసరిగా మస్టర్ కు రెండు సెలవులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కోశాధికారి జి రవికుమార్,
గ్రయ్య, కమలేష్, కృష్ణ, శ్రీనివాస్, వాజిద్ భాయ్, జంగయ్య, ఎన్ఎస్ రావు, కార్మికులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

**- ప్రతి వాహనదారుడు సీట్ బెల్ట్ హెల్మెట్ విధిగా ధరించాలి**

**- ఆర్ జి ఐ ఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు**




**శంషాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ :** వార్తా పత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 07, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ప్రతి వాహనదారుడు విధిగా సీట్ బెల్టు హెల్మెట్ ధరించాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఆర్ జి ఐ ఏ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ ఆర్.జి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆర్ జి ఐ ఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ట్రాఫిక్ నేరాల పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు మొత్తం 24 కేసులు పరిష్కరించబడ్డాయని ఫలితంగా మొత్తం జరిమానా 48వేల రూపాయలు విధించడం జరిగిందని తెలిపారు. కేసుల వివరాలు కారాగార శిక్ష విషయానికొస్తే మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులపై వేణుగోపాల్ రెడ్డి రాజేంద్రనగర్ పదో స్పెషల్ కోర్టు ముందు వారికి జైలు శిక్ష జరిమానా విధించడం జరిగిందన్నారు. ఎస్ సత్తయ్య అనే వ్యక్తి కి ఒక రోజు సాధారణ కారాగార శిక్ష నాలుగు వేల జరిమానా విధించడం జరిగిందని, అదేవిధంగా 11 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ డిడి కింద జరిమానా మొత్తం 27 వేల రూపాయలు విధించడం జరిగిందని తెలిపారు. రెండు కేసులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎ/శీసశ్రీ ) నమోదు చేయబడ్డాయని తెలిపారు. జరిమానా మొత్తం 3000 విధించబడిందని, 8 సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసినవారికి ఇద్దరికీ 9,500 నిర్మాణ విధించబడిందని తెలిపారు. 01 మైనర్ డ్రైవింగ్ చేసిన వ్యక్తికి బండి ఓనర్ కి వెయ్యి జరిమానా విధించడం జరిగిందని. ఆర్ జి ఐ ఏ గ్రాఫిక్ పోలీస్ స్టేషన్ రహదారి భద్రతకు నిర్ధారించడానికి ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేయడానికి కష్టపడి ఉందని తెలిపారు పౌరులందరూ జరిమానాలను నివారించడానికి వారి భద్రత నిర్ధారించడానికి ట్రాఫిక్ నియమాలను పాటించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ తెలిపారు.

# పోరాటాల పార్టీకి ప్రజల అండ-బూర్జువ పార్టీలకు ధనవంతులు అండ

**- విశ్వ గురువు అని చెప్పుకునే నరేంద్ర మోడీ ట్రంప్ ఏది చెప్తే అది వింటున్నాడు**

**- మోడీ దేశం పరువు తీస్తున్నాడు**

**- ఇంటింటికి సిపిఐ కార్యక్రమం లో జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ**





**వార్తా పత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 07 :** పోరాటాల పార్టీకి ప్రజల అండ బూర్జువా పార్టీలకు ధనవంతుల అండ ఉంటుందని కార్యక్రమంలో జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో మంగళవారం సిపిఐ పార్టీ చేపట్టిన ఇంటింటి సిపిఐ కార్యక్రమంలో జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కే నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే నారాయణ మాట్లాడుతూపోరాటాల పార్టీకి ప్రజలు అండగా ఉన్నారు, మోసాలు చేసే బూర్జువా పార్టీలకు ధనవంతులు అండగా ఉన్నారని అన్నారు . ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ అన్నారు. సిపిఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి సిపిఐ కార్యక్రమం లో భాగంగా శంషాబాద్ మండల కేంద్రంలో బెంగళూరు హైవే పైన ఉన్న హోటల్ షాపులలో ప్రజలను కలిసి పార్టీ కరపత్రాలను పంచుతూ ప్రజలతో ముచ్చటించారు. ఈ దేశంలో బూర్జువ వ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ తెలుగు రాష్ట్రాలలో ఉన్న తెలుగుదేశం టిఆర్ఎస్ పార్టీలకు ధనవంతులు విరాళాలు ఇచ్చి వారికి సంబంధించిన నిర్ణయాలను అసెంబ్లీ పార్లమెంటులలో రూపొందించుకుంటారని,
పోరాడే కమ్యూనిస్టు పార్టీ ప్రజలతో విరాళాలు సేకరించి ఆ ప్రజల సమస్యలపై పోరాటం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. భారత నేలపై సిపిఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు అవుతుందని అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన కార్మిక వర్గం పక్షాన నికార్సుగా నిలబడి పోరాడే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు.
కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పై చేస్తున్న యుద్ధం వల్ల పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ సమస్యలు ఏర్పడతాయని దానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని చెప్పడం దుర్మార్గమని ఆయన విమర్శించారు.విశ్వ గురువు అని చెప్పుకునే నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏమి చెపితే వినే పరిస్థితి ఏర్పడిందని గతంలో ఏ ప్రధాని కూడా అమెరికాకు దాసోహం కాలేదని ట్రంప్ కు భయపడి లొంగిపోయిన నరేంద్ర మోడీ దేశ పరువు తీశాడని ఆయన విమర్శించారు. భవిష్యత్తులో కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న విధానాల పైన తెలుగు రాష్ట్రాలలో ఇక్కడి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పైన పెద్ద ఎత్తున కమ్యూనిస్టులు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యుడు జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి ఏఐటియుసి మండల కార్యదర్శి గిలక రాజు నరేష్ నాయక్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంజీవ ఆంజనేయ స్వామి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7:** గాజులరామారం డివిజన్‌లోని ప్రకాశం పంతులు నగర్‌లో ఉన్న సంజీవ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన మండలి పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
మంగళవారం గాజులరామారం డివిజన్ పరిధిలోని ప్రకాశం పంతులు నగర్‌లో ఉన్న సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయంలో మండలి పూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ రావు, పి. శ్రీనివాస్ రెడ్డి, దినేష్, భీమేశ్వర్ రావు, వెంకట్ రెడ్డి, చంద్రకాంత్, బాబా, సతీష్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజా బాబు, తుకారం, ప్రభు,
విజయ్, నాయుడు
తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వాలంటీర్ల వ్యవస్థ.. ఒక్కో గ్రామానికి ముగ్గురు చొప్పున 30 వేల వాలంటీర్లు: మంత్రి తుమ్మల



తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో భూసారాన్ని కాపాడేందుకు భూసార ఆరోగ్య వాలంటీర్లు ( సాయిల్ హెల్త్ వాలంటీర్లు )ను నియమించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 30 వేల మంది ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లను నియమిస్తామని.. ఇందులో భాగంగానే తొలి విడతలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎంపికైన వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ మెట్ట ప్రాంతాల పంటల పరిశోధన సంస్థ (ఇక్రిశాట్), తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఈ వాలంటీర్లకు శిక్షణ ఇస్తోంది.ఈ నేపథ్యంలోనే సోమవారం ఇక్రిశాట్‌లో తొలి విడత సాయిల్ వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. తెలంగాణలో రైతులు రసాయన ఎరువుల వినియోగం తగ్గించి.. సేంద్రియ ఎరువులను వాడటాన్ని పెంచాలని సూచించారు. భూమి రసాయనాలు లేకుండా ఆరోగ్యంగా ఉంటేనే.. పండించిన పంటలో పౌష్టికాహారం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు జీలుగ, పిల్లిపెసర సహా ఇతర పచ్చిరొట్ట విత్తనాల ద్వారా భూ సారాన్ని పెంచాలని హితవు పలికారు.పంట కోసిన తర్వాత వాటి అవశేషాలను పొలాల్లోనే తగలబెట్టకుండా.. ఎరువులుగా ఉపయోగించాలని రైతులకు మంత్రి తుమ్మల తెలిపారు. భూసార ఆరోగ్య పరిరక్షణను ఒక ఉద్యమంలా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మంది వాలంటీర్లకు శిక్షణ ఇస్తున్నామని వెల్లడించారు. ప్రతీ రెవెన్యూ గ్రామంలో ముగ్గురు వాలంటీర్ల చొప్పున కేటాయించనున్నట్లు వివరించారు. ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లు.. తమ పరిధిలో ఉన్న రైతులకు భూసారం ఎలా కాపాడాలి.. పంటకు భూమిని ఎలా తయారు చేయాలి అనే దానిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులను తీసుకువచ్చే నైపుణ్యాలను నేర్పిస్తారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే రైతు ఉత్సవాల్లో అన్నదాతలు భారీగా పాల్గొనేలా చూడాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అంతకుముందు ఇక్రిశాట్‌లోని వ్యవసాయ క్షేత్రాలను ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్.. వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ సహా పలువురు అధికారులతో కలిసి.. మంత్రి సందర్శించారు.

# ఫేక్ ప్రిడిక్షన్‌లను నమ్మొద్దు జాగ్రత్త: సీపీ సజ్జనార్



**హైదరాబాద్, ఏప్రిల్ 7:** ఐపీఎల్ మ్యాచ్‌ల పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు పెరిగిపోతున్నాయని. ఈ ఉచ్చులో పడవద్దని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరిక జారీ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సీపీ స్పందించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఫేక్ క్రికెట్ ప్రిడిక్షన్ ఛానెల్స్ దందా చేస్తున్నాయని.. టాస్, మ్యాచ్ ఫలితాలు ముందే చెబుతామని అమాయకులను బెట్టింగ్ ఉచ్చులోకి లాగుతూ మోసం చేస్తున్నాయని సీపీ తెలిపారు. ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా అసత్య ప్రచారాల్లో పాల్గొంటున్నారని అన్నారు. ఈ ఫేక్ ప్రిడిక్షన్ ఛానెల్స్.. ముందుగా ఎన్‌రోల్ చేయించి, తర్వాత బెట్టింగ్ యాప్‌ల లింకులు పంపి మోసం చేస్తున్నాయని సజ్జనార్ అన్నారు. బెట్టింగ్ వల్ల కష్టపడి సంపాదించిన డబ్బును అమాయకులు కోల్పోతున్నారని ఆయన చెప్పారు. ఫేక్ ప్రిడిక్షన్‌లను ఎట్టి పరిస్థితులోనూ నమ్మొద్దని సీపీ హెచ్చరించారు. ఫేక్ ప్రిడిక్షన్‌లు, బెట్టింగ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం కఠిన చర్యలు తీసుకుంటుందని సీపీ తెలిపారు.ఇప్పటివరకు 494 పెయిడ్ యాడ్స్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు బ్లాక్ చేశారని సీపీ చెప్పారు. సోషల్ మీడియాలో 129 ఫేక్ ప్రొఫైళ్లను తొలగించారన్నారు. బెట్టింగ్ యాప్‌లపై నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. మోసపూరిత యాడ్స్ కనిపిస్తే వెంటనే రిపోర్ట్ చేయాలని ప్రజలను సీపీ కోరారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930కి ఫోన్ చేయాలని లేదా ఝఎవతీఝతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు:



**ములుగు, ఏప్రిల్ 7 :** అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, రోడ్ సేఫ్టీ అన్నిటికన్నా ముఖ్యమని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. సురక్షిత డ్రైవింగే అన్ని విధాలుగా మేలని పేర్కొన్నారు. మంగళవారం) వెంకటాపురం మండల కేంద్రంలో అరీవ్ అలైవ్ కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ చీఫ్ సుమతి హాజరయ్యారు. ఈ సందర్భంగా రహదారి భద్రత రూల్స్ పాటిస్తామని ప్రమాణం చేయించారు. అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపొద్దని వాహనదారులకు సూచించారు. కారు బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేయొద్దని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. హెల్మెట్ లేకపోవడం వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. 18 ఏళ్ల నుంచి 40 సంవత్సరాల వారే ఈ ప్రమాదాల బారిన పడుతున్నారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.అంతకుముందు ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం పామునూరు అటవీ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్, ఇంటలిజెన్స్ కోఆర్డినేషన్ సెంటర్‌ను డీజీపీ శివధర్ రెడ్డి, ఐబీ చీఫ్ సుమతి, ప్రిన్సిపాల్ చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సువర్ణ, సీఆర్పీఎఫ్ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. కర్రెగుట్టల్లో రోడ్లు వేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలంటే రోడ్ల నిర్మాణం జరగాలని చెప్పుకొచ్చారు. కొన్ని కారణాల వల్ల ఇక్కడ అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. తీవ్రవాద ప్రాంతంలో ఇంత త్వరగా రోడ్లు వేయడం అభినందనీయమని అన్నారు. రోడ్లు వేయడంతోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.

# కేరళం ప్రజలారా మా సీఎం మాటలు నమ్మకండి.. మీ ఓటు ఆయనకే వేయండి:



**కేరళం:** అసెంబ్లీ ఎన్నికల ప్రచార వేడి తెలంగాణను తాకింది. దానికి కారణం సీఎం రేవంత్ సహా పలువురు మంత్రులు కేరళలో కాంగ్రెస్ తరపున ప్రచారం చేయటమే. ఇప్పటికే సీఎం రేవంత్.. కేరళం సీఎం పినరయి విజయన్ మధ్య మాటల యుద్ధం మట్నదలైంది. కేరళం ప్రజలను విజయన్ మోసం చేస్తున్నారని సీఎం ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పాలన అందిస్తోందని.. ఆరు గ్యారంటీలను అమలు చేసి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామని రేవంత్ ఎన్నికల ప్రచారంలో తెలిపారు. కేరళంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్యారంటీలు అమలవుతాయని అక్కడి ప్రజలకు హామీ ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రేవంత్ హామీలకు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నిలువునా మోసం చేశారని ట్విట్టర్ వేదికగా ఓ వీడియో రిలీజ్ చేశారు. ఎన్నికల్లో చెప్పినట్లుగా కాంగ్రెస్ ఏ హామీని పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా అన్ని హామీలను తొంగలో తొక్కారని అన్నారు. 'కేరళం ప్రజలకు తెలంగాణ బిడ్డ నుంచి సందేశం ఇస్తున్నా. తెలంగాణ ముఖ్యమంత్రి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు కేరళంలో ప్రచారం చేస్తున్నారు. నేను కేరళం ప్రజలను కోరుతున్నా.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఫెయిల్ అయింది. ఆరు గ్యారంటీలు ఇచ్చి హాఫ్ గ్యారంటీ మాత్రమే అమలు చేశారు. ఆ తర్వాత ఏ హామీని అమలు చేయలేదు.నేను తెలంగాణ బిడ్డను. తెలంగాణలో ఉంటున్నా. త్వరలోనే నేను తెలంగాణలో పొలిటికల్ పార్టీ పెట్టబోతున్నాను. తెలంగాణ బిడ్డగా నమ్మకంతో చెబుతున్నా కాంగ్రెస్ పార్టీ మిమ్మల్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే తెలంగాణ మహిళలను నెలకు రూ.2500 ఇస్తామని మోసం చేశారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను, బోనస్ ఇవ్వకుండా రైతులను, పెన్షన్లను పెంచకుండా వృద్ధులను, రిజర్వేషన్లు అమలు చేయకుండా బీసీలను మోసం చేశారు. మట్నత్తంగా తెలంగాణలో కాంగ్రెస్ హిస్టరీ మట్నత్తం మోసపూరితమే. కాంగ్రెస్ పార్టీకి మోసం, అవినీతి ఈ రెండే తెలుసు. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఏటీఎం మాదిరిగా చూస్తోంది. కేరళ ఎన్నికలకు సైతం తెలంగాణ నుంచే డబ్బు వెళ్తోంది. కేరళం ప్రజలను నా విజ్ఞప్తి ఇదే. విజయన్ గారు ఇప్పటికే అద్భుతమైన పాలన అందించారు. మీ అందరిని కోరతున్నా.. మా సీఎం మాటలు నమ్మకుండి. దయచేసి లెఫ్ట్‌కు ఓటేయండి, పినరయి విజయన్ గారిని గెలిపించండి. ఇది నా రిక్వెస్ట్.' అని కవిత వీడియో రిలీజ్ చేశారు.

# పటోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు..



**వార్తాపత్రిక గండిపేట్:** రాజేంద్రనగర్ సర్కిల్ లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్, బిఆర్ఎస్ వైపు ప్రజల మద్దతు వెల్లువ, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీమతి లక్ష్మీబాయి బీఆర్ఎస్ పార్టీలో చేరిక. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి మరో పెద్ద ఎదురు దెబ్బ తగిలింది, ప్రజాసేవలో విశేష గుర్తింపు పొందిన నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీమతి లక్ష్మీబాయి తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరడం రాజకీయ వాతావరణాన్ని కుదిపేసింది, దాదాపు 50 మందికి పైగా నాయకులు కార్యకర్తలు ఒకేసారి బిఆర్ఎస్ పార్టీలో చేరడం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో శ్రీమతి లక్ష్మీబాయి మరియు వారి అనుచరులు బిఆర్ఎస్ పార్టీ లో చేరారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజల గుండెల్లో ఉన్న ఆవేదన, అసంతృప్తి, ఈ చేరికల రూపంలో బయటపడుతుందనీ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు పూర్తిగా విఫలమైందని, కెసిఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి ఒక్కటే తెలంగాణకు నిజమైన దిశను చూపింది, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో ప్రజలకు చూపించింది కేవలం నిరాశ మాత్రమే, హైడ్రా పేరుతో బుల్డోజర్లు నడిపి సామాన్య ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు మూసి అభివృద్ధి పేరుతో ప్రజలను భయపెట్టి వాళ్ళ ఇళ్లను కూల్చే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు,ఈ సందర్భంగా నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీమతి లక్ష్మీబాయి మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇక ప్రజలే తగిన సమాధానం ఇవ్వబోతున్నారని లక్ష్మి బాయ్ అన్నారు, మా ఇల్లు కూల్చొద్దని మా బతుకులను నాశనం చెయ్యొద్దని ఎంత మొరపెట్టుకున్నా ప్రభుత్వానికి వినిపించని పరిస్థితి ఏర్పడిందని, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆందోళనతో , రాబోయే ప్రతి ఎన్నికలలో బిఆర్ఎస్ గెలిపే లక్ష్యంగా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అభివృద్ధి జరుగుతుందేమోనని ఆశ ఆవిరైపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడే పరిస్థితి కనిపిస్తుందని లక్ష్మీబాయి అన్నారు, మూసీ నది పేరుతో ఎస్ టి పి ప్లాంట్ పేరుతో హైడ్రా,బుల్డోజర్లతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ సామాన్య మధ్యతరగతి ప్రజలను రోడ్డుపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, మా ఇండ్లను కూల్చవద్దని మా ప్లాట్లను లాక్కోవద్దని ఎంతో కష్టపడి పైసా పైసా కూడా పెట్టుకుని బ్యాంకులతో రుణాలు తీసుకొని ఇండ్లు కట్టుకున్నామని మా బతుకులు ఆగం చేయొద్దనిూగబోయిందని ప్రజల అక్రందనలు స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోలేదని వారి తరపున స్థానిక ఎమ్మెల్యే ఏ రోజున బహిరంగంగా మద్దతు ప్రకటించలేదని, మాట్లాడింది లేదని లక్ష్మీబాయి ఆవేదన వ్యక్తం చేశారు, అందుకే బాధితుల పక్షాన నిలబడాలని నిర్ణయించుకొని ప్రజల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని లక్ష్మీబాయి అన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని లక్ష్మీబాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, బండ్లగూడ జాగిర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, పద్మావతి పాండు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్ నాయకులు తలారి పెంటయ్య, శ్యాముల్, చంద్రశేఖర్, శాంతి కుమార్, కీర్తి కాంత్, రాజ్ కుమార్, మహేష్,రాజేష్,కార్తీక్, నవీన్, డింపు, సన్నీ, యాదగిరి, నాగరాజు,పకృదిన్, తలారి ప్రవీణ్, మురళి,చంద్రశేఖర్, సంతోష్, అప్రోచ్, ఇస్మాయిల్, మాలిక్ హబీబ్, హయత్, జస్సీమ్, జిలాని,ఇబ్రహీం, మహమ్మద్, హమీద్, మహమ్మద్ గులాం రసూల్, తదితరులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీడియా సంస్థలపై వైసీపీ నేతల బెదిరింపు ధోరణి సరికాదు



**హైదరాబాద్, ఏప్రిల్ 7 ():** ఏబీఎన్ ) సంస్థల మీద వైసీపీ నేతలు చేసిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు (శ్రీ) పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాపై దాడులు చేయడం సరైన పద్ధతికాదన్నారు. (మంగళవారం) ఆయన ఏబీఎన్‌తో మాట్లాడారు. గతంలో కేసీఆర్ హయాంలో ఉన్నప్పుడు ఇదే తరహా దాడులు చేసేవారని ప్రస్తావించారు. రాజకీయ విమర్శలు ఉంటే రాజకీయంగా చూసుకోవాలని.. బెదిరింపు ధోరణి సరికాదన్నారు. బాధ్యతాయుతమైన ఏబీఎన్ లాంటి సంస్థపై వైసీపీ నేతలు చేసిన దాడిని ఖండిస్తున్నామని రామచందర్ రావు పేర్కొన్నారు.

# మూడు నెలల రేషన్ పంపిణీ.. క్యూలైన్‌లో గంటల తరబడి తిప్పలు



**హైదరాబాద్ :** ప్రభుత్వం ఏప్రిల్ నెలలో మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించిందని తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ బియ్యం తీసుకునేందుకు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం సరిపడా రేషన్ సరఫరా చేయడంలో విఫలమవడంతో వినియోగ దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చాలా ప్రాంతాల్లో రేషన్ షాపుల్లో బియ్యం అందుబాటులో లేవని షాపులను మూసివేశారు. తెరిచి ఉన్న షాపులకు వెళ్లి వినియోగదారులు ఆరా తీయగా.. డీలర్లు స్టాకు రావడం లేదని సమాధానం ఇచ్చి తిప్పి పంపిస్తున్నారు. చాలా చోట్ల భారీ క్యూలైన్ లో గంటల తరబడి రేషన్ బియ్యం తీసుకోవడానికి క్యూలో నిలబడ్డారు. బయోమెట్రిక్ సర్వర్ సరిగ్గా రావడం లేదని.. అందువల్ల చాలా సమయం పడుతుందని రేషన్ షాప్ వద్ద ఉన్న వినియోగదారులు తెలియజేశారు.సికింద్రాబాద్, వారాసిగూడ సీతాఫల్ మండి, ఇందిరానగర్, కంటోన్మెంట్, రసూల్ పుర పోలీస్ లైన్, గన్ బజార్ తదితర ప్రాంతాలలో రేషన్ షాపుల వద్ద ఈ పరిస్థితి నెలకొంది.

# ఈ కారుపై 95 ట్రాఫిక్ చలనాలు, రూ.35వేలు ఫైన్ - 3 సార్లు తప్పించుకుని ఎట్టకేలకు పోలీసులకు చిక్కి



**ఎల్బీనగర్:** ఏదైనా అత్యవసరంగా పని ఉంటేనో, తొందరపాటులోనో ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయడం, మరిచిపోయి హెల్మెట్ ధరించకపోవడం లాంటి ఉల్లంఘనలు అప్పుడప్పుడు జరగుతుంటాయి. అలా అనుకోకుండా ఒకటి రెండు సార్లు జరిగి ఉండొచ్చు. కానీ ఓ వ్యక్తి కారుపై ఏకంగా 95 ట్రాఫిక్ చలన్లు ఉన్నాయి. అన్ని ఉన్నా చెల్లించకుండా మూడుసార్లు తప్పించుకున్న ఓ ప్రబుద్ధుడు ఎట్టకేలకు ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. అతడి కారుపై ఉన్న చలాన్లు చూసి పోలీసులే షాక్ అయ్యారు. ఈ ఘటన ఎల్బీనగర్‌లో జరిగింది.పోలీసుల కథనం ప్రకారం : ఎల్బీనగర్ పరిధిలోని ఓ బస్టాప్ సమీపంలో సాధారణ తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో కారులో అటువైపుగా వచ్చిన సురేశ్ అనే వ్యక్తిని ట్రాఫిక్ పోలీసులు ఆపారు. వాహన వివరాలు తనిఖీ చేయగా ఆ కారుపై 95 ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.34,600 చలనా జరిమానాలు బకాయి ఉన్నట్లుగా తేలింది. జరిమానాలు పెండింగ్?లో ఉండి, వాటిని చెల్లించకుండా, ట్రాఫిక్ పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నట్లుగా ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఒకే వాహనంపై అన్ని చలాన్లు ఉండటంతో ట్రాఫిక్ పోలీసులు షాక్ అయ్యారు. దీంతో ఆ వాహనంపై కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్నారు. పెండింగ్ చలాన్లు మొత్తం చెల్లించి వాహనాన్ని తీసుకువెళ్లాలని కారు యజమానికి ట్రాఫిక్ పోలీసులు సూచించారు. దీనికి అతడు నిరాకరించడంతో కారును స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యల నిమిత్తం కోర్టులో హాజరుప రుస్తామని ట్రాఫిక్ సీఐ డి.వెంకటేశ్వర్లు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి తప్పించుకు తిరుగుతున్న వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై రవికుమార్, ఏఎస్ఐ శ్రీనివాస్, రమేశ్ నాయక్‌లను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. కనీస నిబంధనలూ పట్టవు : రోడ్డుపైకి వచ్చే ప్రతి వాహన దారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్‌ను కలిగి ఉండాలి. ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా నంబరు ప్లేటు కలిగి ఉండాలి. బైక్ నడిపేవారైతే హెల్మెట్, కార్లు వాహనాలైతే సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలి.

# ఏబీఎన్ సంస్థలపై వైసీపీ దాడులు.. ఖండించిన నేతలు



**అమరావతి, ఏప్రిల్ 7:** ఏబీఎన్-సంస్థలపై వైసీపీ దాడులను హోం మంత్రి వంగలపూడి అనితతోపాటు పలువురు నేతలు ఖండించారు. మంగళవారం ఏబీఎన్‌తో హోంమంత్రి మాట్లాడుతూ.. డైవర్షన్ కోసమే ఏబీఎన్ సంస్థలపై వైసీపీ దాడులకు పాల్పడిందని ఆరోపించారు. నేరప్రవృత్తి కలిగినవారే దాడులకు పాల్పడతారని వ్యాఖ్యలు చేశారు. మావిగన్‌ను పిల్లలు కూడా అంగీకరించడం లేదని తెలిపారు. జగన్ వ్యాఖ్యలను గుడ్డిగా నమ్మడం సరికాదన్నారు. ఇబ్బంది ఉంటే లీగల్‌గా వెళ్లాలని.. దాడులు సరికాదని హోంమంత్రి అనిత తెలిపారు.జగన్ తీరుపై ఎంపీ ఫైర్ఏబీఎన్- కార్యాలయాలపై దాడులు పిరికిపంద చర్యలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. వేమూరి రాధాకృష్ణ వాస్తవాలే చెప్పారని తెలిపారు. తప్పులు సరి చేసుకోకుండా అల్లరి చేయిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు అమరావతికి అనుకూలమని జగన్ చెప్పలేదా అని గుర్తుచేశారు. ఆ తరువాత మాట మార్చి మూడు రాజధానులని మూడు ముక్కలాడింది జగన్ కాదా అంటూ నిలదీశారు. ఇప్పుడు మావిగన్ పేరుతో కామెడీ పీస్‌గా మారిందీ జగన్‌నే అని అన్నారు. ఇన్ని డ్రామాలు ఆడినా జగన్‌ను గుడ్డిగా అనుకరించేవారిని ఏమనాలని మండిపడ్డారు. జగన్ తానా అంటే తందానా అనే వారే ఆయన చుట్టూ ఉన్నారని అన్నారు.'పుట్టి పెరిగిన భూమి, ఊరుపై మమకారం లేదా. జగన్ ఏం చెబితే దాన్ని గుడ్డిగా సమర్థించడమేనా. పైకి వారు మాట్లాడుతున్నా... జగన్ తీరు చూసి వారే నవ్వుకుంటున్నారు. మొన్న కొంతమంది ఎంపీలు కూడా మా వద్దకు వచ్చి తమ గోడు చెప్పుకున్నారు. జగన్‌ను గుడ్డిగా అనుకరించే వారిని చూస్తే ముత్యాల ముగ్గులో రావుగోపాలరావు సీన్లు గుర్తు వస్తున్నాయి' అంటూ ఎంపీ అన్నారు. ప్రజాస్వామ్యంలో దాడుల సంస్కృతి మంచిది కాదని హితవుపలికారు. మీ తప్పులు ఇవి అని చెబితే దాడులు చేస్తారా అంటూ నిలదీశారు. చట్టం చూస్తూ ఊరుకోదని.. జైలుకు పంపిస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ హెచ్చరించారు. కక్షసాధింపు చర్యే: ఎంపీ అప్పలనాయుడు ఏబీఎన్ సంస్థలపై వైసీపీ దాడులను ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రంగా ఖండించా రు. జగన్ డైరెక్షన్‌లోనే వైసీపీ మూకలు దాడులు చేశాయని ఆరోపించారు. వందశాతం ఇది కక్షసాధింపు చర్యే అని ఎంపీ అన్నారు.జగన్ ఆదేశాలతోనే దాడులు: రవి నాయుడుఏబీఎన్ ప్రసారం చేసిన విషయంలో తప్పేముందని శాప్ చైర్మన్ రవినాయుడు ప్రశ్నించారు. ఏబీఎన్ వాస్తవాలు చెప్తే దుష్ప్రచారం చేస్తారా అంటూ మండిపడ్డారు. ఏబీఎన్- సంస్థల ఎండీ రాధాకృష్ణ జీవిత చరిత్ర అందరికీ తెలుసన్నారు. వైసీపీ పార్టీ కరపత్రిక సాక్షి ప్రచారాలపై రోజూ దాడి చేయా లి కదా అని ప్రశ్నించారు. సాక్షిలో రోజూ విష ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. రోత రాతలు రాస్తున్న సాక్షిని ఏం చేయాలో వైసీపీ నేతలు చెప్పగలరా అని ప్రశ్నించారు. జగన్ ఆదేశాల తోనే ఏబీఎన్‌పై దుష్ప్రచారం, దాడులు చేశారని శాప్ చైర్మన్ రవి నాయుడు ఆరోపించారు.

## ఫ్యాక్షన్ బెదిరింపులకు భయపడే వ్యక్తి రాధాకృష్ణ కాదు



**అమరావతి, ఏప్రిల్ 07:** 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై వైసీపీ రాద్ధాంతం చేసింది. ఇవాళ(మంగళవారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం దగ్గర వైసీపీ శ్రేణులు తీవ్ర ఆందోళనకు దిగారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి లక్ష్యంగా ఆందోళనకారులు వికృత క్రీడలు సాగించారు. ఈ దాడులను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ఫ్యాక్షన్ బెదిరింపులకు ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ భయపడే వ్యక్తి కాదని లోకేశ్ అన్నారు.మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. 'జగన్ కళ్లలో ఆనందం చూడటం కోసం వైసీపీ రౌడీ మూకలు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి ప్రయత్నించడం ఆ పార్టీ విష సంస్కృతిని మరోసారి బయటపెట్టింది. నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే దమ్మున్న ఛానల్ ఏబీఎన్-ఆంధ్రజ్యోతిపై వైసీపీ దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. సాక్షి హైదరాబాద్ ఆఫీస్‌కు ఆంధ్రజ్యోతి ఎంత దూరమో.. ఆంధ్రజ్యోతికి సాక్షి కూడా అంతే దూరంలో ఉంది అన్న సంగతి మర్చిపోవద్దు జగన్ గారు. మీడియా కథనాల పట్ల నిరసనలు తెలియజేసే పద్ధతి ఇది కాదు' అని లోకేశ్ అన్నారు.'మీలాంటి ఫ్యాక్షన్ పాలిటిక్స్‌కు ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ గారు భయపడే రకం కాదు. మీ నాన్నగారు ఆంధ్రజ్యోతి కార్యాలయం పైకి బుల్డోజర్లు పంపించినా ఏబీఎన్ ఆర్కే గారు వెనక్కి తగ్గలేదు. మీ నాన్నగారు పంపిన బుల్డోజర్లే వెనక్కి వెళ్లాయి. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం అయిన మీడియా ప్రశ్నిస్తే జవాబు చెప్పాలి. కథనం ప్రచురిస్తే ఆధారాలతో ఖండించాలి. కథనం ప్రసారం చేస్తే తప్పయితే తప్పని చెప్పగలగాలి.

## వారి చొరవతోనే అమరావతి అజరామరం




**అమరావతి, ఏప్రిల్ 7:** రాజధానిగా అమరావతి చట్టబద్ధత, గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. హైకోర్ట్ సమీపంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో అమరావతి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాజధాని రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. న్యాయమూర్తుల బంగ్లాల నుంచి హైకోర్ట్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఆపై న్యాయస్థానం వద్ద జాతీయ పతాకానికి న్యాయవాదులు, రైతులు నమస్కారం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసున్నారు. రాజధాని అమరావతిని కాపాడిన ప్రాణదాతగా నాటి మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్‌కు పువ్వులు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు రాజధాని మహిళా రైతులు.న్యాయస్థానం, శాసనమండలి చొరవతో అమరావతి అజరామరమైందని రైతులు తెలిపారు. హైకోర్ట్ ముందున్న త్రివర్ణపతాకం ఎదుట నిలబడి 'జై అమరావతి' అంటూ రైతులు, రైతు మహిళలు నినాదాలు చేశారు. అమరావతిని కాపాడినందుకు హైకోర్ట్‌కు మహిళా రైతులు హారతి పట్టగా.. సాష్టాంగ ప్రమాణం చేశారు రైతులు. హైకోర్ట్ వద్ద సంబరాల్లో శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు, రెరా చైర్మన్ శివారెడ్డి, గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు

# ఏపీ హైకోర్టులో అంబటి రంబాబు పిటిషన్.. రఘురామకృష్ణ రాజును ఫాలో అయ్యారా!



మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. పోలీసులు కస్టడీలో తనను చిత్రహింసలు పెట్టారంటూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఘటనపై సిట్, సీఐడీ కాకుండా.. స్వతంత్ర సంస్థతో దర్యాప్తు చేయాలని, తనను హింసించినందుకు పోలీసులపై కేసు నమోదు చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోర్టుకు విన్నవించారు. బాధ్యులైన పోలీసులపైనా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని హైకోర్టును కోరారు. అలాగే తనను కస్టడీకి తీసుకున్న సమయంలో సీసీటీటీ ఫుటేజ్‌ను కూడా భద్రపరిచేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు.ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించారంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేయగా.. గుంటూరు జిల్లా నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో అంబటి రాంబాబును పోలీసులు అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా రిమాండ్ విధించారు. అయితే పోలీసుల కస్టడీలో ఉన్న సమయంలో తనను కస్టోడియల్ టార్చర్‌కు గురిచేశారని అంబటి రాంబాబు ఆరోపిస్తునా రు. అందుకే ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో టీడీపీ నేతలు గుంటూరులోని ఓ ఆలయం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లెక్సీ విషయంలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ మధ్య వివాదం రేగింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన ఆలయం దగ్గర పూజలు చేసేందుకు వెళుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. అంబటి రాంబాబు తనను అడ్డుకోవడంపై పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించారంటూ టీడీపీ నేతలు ఆరోపించారు. చంద్రబాబుపై అంబటి అసభ్య వ్యాఖ్యలకు నిరసనగా టీడీపీ కార్యకర్తలు భగ్గుమన్నారు.. గుంటూరు నవభారత్ నగర్‌లోని అంబటి ఇంటిని ముట్టడించారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి కూడా మహిళా కార్యకర్తలతో కలిసి అక్కడికి వెళ్లారు. అంబటి వెంటనే చంద్రబాబుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయి.. అంబటి ఇంట్లో ఫర్నీచర్‌ను కొందరు ధ్వంసం చేశారు. పోలీసులు రంగంలోకి దిగి వారిని అదుపు చేశారు.. అంబటి నివాసం దగ్గర భారీగా పోలీసుల్ని మోహరించారు. ఆ తర్వాత అంబటిని నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులోనే కస్టోడియల్ టార్చర్ అంటూ అంబటి రాంబాబు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.గత ప్రభుత్వ హయాంలో ఎంపీగా ఉన్న రఘురామకృష్ణ రాజు కస్టోడియల్ టార్చర్ కేసు కూడా చర్చనీయాంశమైంది. రాజద్రోహం కేసులో తనను అరెస్ట్ చేసి గుంటూరు తీసుకొచ్చిన పోలీసులు చిత్రహింసలు పెట్టారని రఘురామ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదంటూ ఆయన కోర్టును ఆశ్రయించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రఘురామ మరోసారి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి సిట్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. సేమ్ టు సేమ్ రఘురామలాగే అంబటి రాంబాబు కూడా పోలీసులపై ఆరోపణలు చేస్తున్నారు.. తనను కస్టోడియల్ టార్చర్ చేశారని చెబుతున్నారు.

# అమరావతికి సరికొత్త వెలుగులు చట్టబద్ధతతో పెట్టుబడిదారులకు భరోసా




రాష్ట్ర ప్రభుత్వం రాజధాని అమరావతి కలను సాకారం చేసే దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో దెబ్బతీసిన బ్రాండ్ ఇమేజ్‌ని పునరుద్ధరించి, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పాదుకొల్పింది. అమరావతికి చట్టబద్ధత కల్పించి, ప్రభుత్వం మరింత భరోసాను అందించింది. దీనికి సంబంధించిన బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడమే కాకుండా, గెజిట్‌లో కూడా అధికారికంగా నోటిఫై చేయబడింది. కేంద్రం, రాష్ట్రంలోనూ ఒకే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. దీంతో ఢిల్లీ నుంచి రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు విషయంలోనూ ఆశించిన మద్దతు లభిస్తోంది. శరవేగంగా నిర్మాణాలు: రాజధాని అమరావతి ప్రాంతం నేడు జీవకళను సంతరించుకుంది. దీన్ని పూర్తి చేసేందుకు 20,000 మందికి పైగా కార్మికుల రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. ప్రధాన రహదారులు, జలాశయాలు, కాలువల నిర్మాణ పనులు కూడా వేగంవంతంగా పుంజుకున్నాయి. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సివిల్ సర్వెంట్లు, గెజిటెడ్ అధికారులు, ఎన్జీవో సిబ్బంది, నాలుగో తరగతి ఉద్యోగుల కోసం నిర్దేశించిన అపార్ట్‌మెంట్ టవర్ల నిర్మాణం, అలాగే న్యాయమూర్తులు, మంత్రులు, ఉన్నత స్థాయి అధికారుల కోసం ఉద్దేశించిన భవనాల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఐకానిక్ భవనాలుగా శాసనసభ, హైకోర్టు, సచివాలయం, హెచ్ఓడీ కార్యాలయాలు నిర్మిస్తున్నారు. వీటికి సంబంధించి టవర్లను రెండేళ్లలో పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది. 7 అంతస్తుల సీఆర్?డీఏ భవనాన్ని, దాని పక్కనే ఉన్న మరో 4 భవనాలను ప్రీఫ్యాబ్రికేటెడ్ పద్ధతిలో నిర్మించారు. ప్రస్తుతం సీఆర్?డీఏ, ఏడీసీ సంస్థలతో పాటు పురపాలక శాఖ విభాగాలు అన్నీ ఇక్కడి నుంచే తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవనాన్ని 50 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ భవనం అత్యంత సుందరంగా రూపుదిద్దుకుంటోంది. వచ్చే నవంబర్ లేదా డిసెంబర్ నాటికి అక్కడ క్వాంటమ్? కంప్యూటర్ ఏర్పాటు కానుంది.ఒక్కో సంస్థ అడుగిడుతోందిలా!వైఎస్సార్సీపీ ప్రభుత్వం దెబ్బ తీసిన అమరావతి బ్రాండ్ ఇమేజ్?ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. అమరావతిని పురోగతిని ఇకపై ఎవరూ అడ్డుకోలేరని బ్యాంక్‌లు, రుణ వితరణ సంస్థలు, పెట్టుబడి దారుల్లో ప్రభుత్వం నమ్మకాన్ని కలిగించింది. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా అమరావతిలో రూ.44,600 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి.2014-2019 మధ్య భూములు తీసుకున్న ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేటు సంస్థల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఒకే రోజున 15 బ్యాంకులకు సంబంధించిన కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఎస్ఆర్ఎం, విట్ విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం అదనంగా మరో 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ సంస్థలు ప్రస్తుతం తమ విస్తరణ ప్రణాళికలు అమలు చేస్తున్నాయి.బిట్స్ అమరావతి క్యాంపస్‌ని రూ.1000 కోట్లతో నిర్మిస్తోంది. ఎక్స్ఎల్ఆర్ఐ, నేషనల్‌లా యూనివర్సిటీ వంటి ప్రముఖ విద్యా సంస్థలు కూడా త్వరలోనే తమ నిర్మాణ నిర్మాణాలు ప్రారంభించనున్నాయి.

## అలాంటి వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లింది



**అమరావతి, ఏప్రిల్ 7:** ఏబీఎన్- కార్యాలయంపై(వైసీపీ దాడికి ప్రయత్నించడాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఖండించారు. మీడియా స్వేచ్ఛపై దాడి చేయడం వైసీపీ సంస్కృతికి నిదర్శనమన్నారు. అమరావతిపై జగన్ వైఖరిని ప్రశ్నించినందుకే మీడియాపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన మీడియాపై వైసీపీ దాడులు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. వైసీపీ పాలనలో మీడియా సంస్థలపై అనేక వేధింపులు జరిగాయని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు రౌడీ మూకలతో మీడియా కార్యాలయాలపైకి వెళ్లడం దారుణమని మంత్రి అన్నారు.వైసీపీ రౌడీ రాజకీయాలకు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బెదిరింపులు, దాడులతో మీడియాను భయపెట్టే రోజులు పోయాయన్నారు. దాడులు, ఒత్తిళ్లకు భయపడకుండా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ.. మీడియాను నడిపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేక వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. మహిళల పట్ల వైసీపీ నాయకుల వైఖరిని ప్రజలు మర్చిపోరని తెలిపారు. మీడియాను అణగదొక్కే వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లిందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## అన్నవరం, చిన్న తిరుపతి దేవాలయాలకు ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యుల నియామకం



**అమరావతి, ఏప్రిల్ 07:** రాష్ట్రంలోని మరో రెండు ప్రముఖ దేవాలయాలకు ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులను ప్రభుత్వం నియమించింది. ఏలూరు జిల్లాలోని ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్‌గా ఎన్.వి.సుధాకర్ రావుతోపాటు 16 మంది ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించింది. అలాగే కాకినాడ జిల్లా అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం చైర్మన్‌గా ఇనుకంటె వెంకట రోహిత్‌తోపాటు 16 మంది ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించింది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ రెండు దేవాలయాల్లోని పాలక మండలి సభ్యులుగా 13 మంది టీడీపీ, 2 జనసేన, ఒక బీజేపీ సభ్యులకు చోటు కల్పించింది. ఇప్పటికే తిరుమల తిరుపతి, విజయవాడ దుర్గ గుడి, శ్రీశైలం దేవాలయాల చైర్మన్లు, పాలక మండలి సభ్యులను ప్రభుత్వం నియమించింది. అలాగే కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత వరుసగా నామినేటెడ్ పోస్టులను దశల వారీగా భర్తీ చేసిన విషయం విదితమే.2024లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పడి బరిలో నిలిచి 164 స్థానాలను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్టులు, దేవాలయాల పాలక మండలిలో ఈ మూడు పార్టీలకు చెందిన నేతలకు ప్రాతినిధ్యం కల్పిస్తున్నారు.

# ఇలాంటి సైకోలకు సంకెళ్లు, సెంట్రల్ జైళ్లే సరైన ట్రీట్మెంట్




**అమరావతి, ఏప్రిల్ 7:** ఏబీఎన్-సంస్థలపైవైసీపీ నేతల దాడులపై మంత్రులు కొలుసు పార్థసారధి), ఆనం రామనారాయణ రెడ్డి(స్పందించారు. జగన్‌పై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏబీఎన్‌పై వైసీపీ మూకల దాడులు ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడులకు నిదర్శనమన్నారు. జగన్‌కు, తన వైసీపీ గూండా గ్యాంగ్‌కు ప్రజాస్వామ్యం అంటే చులకన భావమంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్ ఓ నియంత అని.. తన మాటే అందరూ వినాలనే స్వభావం ఆయనదన్నారు. జగన్‌కు తన భజన చేసే మీడియా తప్ప... మిగిలిన మీడియా అంటే విద్వేషభావమని అన్నారు. జగన్, తన పార్టీ నేతలు చేసే దుర్మార్గాలను, కుట్రలను బట్టబయలు చేసే మీడియాపై జగన్ దాడులు చేయించారని మంత్రి ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా 4వ స్తంభం అన్న ఇంగిత జ్ఞానం కూడా జగన్‌కు లేదు... రాదు అని మంత్రి విమర్శించారు. ప్రజాస్వామ్యంపై దాడులకు పాల్పడే సైకోలకు సంకెళ్లు, సెంట్రల్ జైళ్లే సరైన ట్రీట్మెంట్ అని తెలిపారు. ప్రజాస్వామ్యానికి మనం ఏమి ఇస్తామో.. అది కూడా అలాగే తిరిగి ఇస్తుందన్నారు. 151 నుంచి 11 సీట్లకు పడిపోయినా జగన్ అండ్ కో కు సిగ్గూ, శరం లేకుండా మీడియాపై దాడులు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఏబీఎన్‌పై వైసీపీ మూకల దాడులను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. జగన్ తెచ్చిన మావిగన్ చేతిలోనే ఆయన రాజకీయ భవిష్యత్తు బలికావడం ఖాయమని మంత్రి పార్థసారథి వ్యాఖ్యలు చేశారు.సిగ్గు మాలిన చర్య: మంత్రి ఆనం రామనారాయణప్రజాస్వామ్యాన్ని అవమానించేలా మీడియా సంస్థలపై దాడులు చేయడం సిగ్గుమాలిన చర్య అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. వైసీపీ శ్రేణులు ప్రణాళికాబద్ధంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి యత్నించడం దారుణమని మంత్రి మండిపడ్డారు. ప్రశ్నించే గొంతును అణచివేయడం వైసీపీ సంస్కృతి అని తీవ్ర విమర్శలు చేశారు. ఆందోళన ముసుగులో దాడులు చేసి భయపెట్టాలని చూడడం ప్రజాస్వామ్యానికి ముప్పని వ్యాఖ్యానించారు. అమరావతి అంశంపై 'మావిగన్' పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రజలకు నిజాలు చెబుతున్న మీడియాను టార్గెట్ చేయడం దారుణమన్నారు. జగన్ వ్యాఖ్యలను ప్రశ్నించినందుకే ఏబీఎన్‌పై దాడులు జరగడం విచారకరమన్నారు.

'మావిగన్' పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను ఖండిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. వైసీపీ రాజకీయ లాభాల కోసం హింసను ప్రోత్సహించడం ప్రమాదకరమని హెచ్చరించారు. రౌడీ మూకలను వెంటేసుకొని స్వయంగా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు మీడియా సంస్థపై దాడికి పాల్పడడం వారి కుసంస్కారానికి నిదర్శనమని మంత్రి అన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని చూసి రాష్ట్ర ప్రతి'మావిగన్' పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ష్ఠను దెబ్బతీయాలనే కుట్రలు సహించబోమని వార్నింగ్ ఇచ్చారు. మీడియా స్వేచ్ఛను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో విమర్శలను అంగీకరించలేని పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఎన్నికల వేళ 'బంగాళాదుంప' రాజకీయాలు- బంగాల్‌లో మోదీ, మమతా మధ్య మాటల యుద్ధం






**బంగాల్:** బంగాల్‌లో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఓటర్లను ఆకర్షిం చేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ వ్యూహాలకు పదను పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతుల సమస్యలు రాజకీయ పార్టీల మధ్య ఆరోపణల యుద్ధంగా మారాయి. ఉత్తర బంగాల్?లో ఈసారి బంగాళాదుంపలు భారీగా పండినా రైతులకు మాత్రం ఉపశమనం లేకుండా పోయింది. పొలాల్లోనే పంట కుళ్లిపోతుండగా, మార్కెట్‌లో ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి ఇప్పుడు ఎన్నికల ముందు రాజకీయ అంశంగా మారింది.

**మోదీ విమర్శలు- బీజేపీ హామీ**

ఇటీవల కూచ్ బిహార్‌లో నిర్వహించిన సభలో మమతా సర్కార్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని, వారికి అసలు న్యాయం జరగడం లేదని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కోల్డ్ స్టోరేజ్ సదుపాయాల కొరత వల్ల రైతులు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.

**మమత కౌంటర్- బీమా భరోసా**

దీనికి ప్రతిగా బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బల్పాయ్?గురిలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి సమస్యలూ లేవని తెలిపారు. ప్రభుత్వం బీమా పరిధిలోకి తీసుకువచ్చిందని చెప్పారు. నష్టపోయిన వారికి పరిహారం అందుతుందని హామీ ఇచ్చారు. కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలను పెంచుతామని కూడా తెలిపారు

**ధరలు లేక నష్టపోతున్న రైతులు**

ఉత్తర బంగాల్‌లో రైతులు తక్కువ ధరలకు బంగాళాదుంపలను అమ్మాల్సి వస్తోంది. కోల్డ్ స్టోరేజ్ సదుపాయాల కొరత కారణంగా పంట నిల్వ చేయలేక చాలా భాగం నష్టపోతోంది. వర్షాల కారణంగా పొలాల్లోనే పంట కుళ్లిపోవడం పరిస్థితిని మరింత దిగజార్చింది. సుమారు 1.4 లక్షల హెక్టార్లలో సాగు చేస్తే 41 లక్షల దిగుబడి వచ్చింది. అయితే ఆ ప్రాంతంలోని 97 కోల్డ్ స్టోరేజీల సామర్థ్యం కేవలం 16 లక్షల టన్నులకే పరిమితమైంది. దీంతో భారీ మొత్తంలో పంట నిల్వ చేయలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు తక్కువ ధరలకు బంగాళాదుంపలను అమ్మాల్సి వస్తోంది.రైతుల ఆవేదనదీనిపై రైతులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. పంట అమ్మకాలు రావడం లేదని చెబుతున్నారు. వర్షం కారణంగా పంట పూర్తిగా నాశనం అయ్యిందని, ఇప్పుడు వాటిని అమ్మలేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు వేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టిన పెట్టుబడిలో మూడో వంతు కూడా రావడం లేదని వాపోయారు.కనీస మద్దతు ధర కోసం డిమాండ్ఇదిలా ఉండగా, బంగాళాదుంపలను క్వింటాల్?కు రూ.1400 కనీస మద్దతు ధర ప్రకటించాలని వామపక్ష రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం రూ.950కే కొనుగోలు జరుగుతోందని ఆరోపిస్తూ ఆందోళనలు చేపట్టాయి. ఇతర రాష్ట్రాలకు ఎగుమతికి, నిల్వ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ జితేన్ దాస్ డిమాండ్ చేశారు.మొత్తంగా ఉత్తర బంగాల్‌లో బంగాళ దుంప పంట ఇప్పుడు రాజకీయ అజెండాగా మారింది. ఓ వైపు మోదీ హామీ, మరోవైపు మమతా బెనర్జీ భీమా భరోసా మధ్య తమ పంటకు సరైన ధర ఎప్పుడు దక్కుతుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. కాగా, బంగాల్?లో 294 అసెంబ్లీ స్థానాలకుగానూ ఏప్రిల్ 23, 29 రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశలో ఏప్రిల్ 23న 152 స్థానాలకు ఓటింగ్ జరుగుతుంది. రెండో దశలో ఏప్రిల్ 29న మిగిలిన 142 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహిస్తారు.మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఇక 2021 అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 294 స్థానాల్లో 213 సీట్లు గెలుచుకుని అధికారం దక్కించుకుంది.

# లాకప్ డెత్ కేసులో పోలీసులకు మరణశిక్ష.. కమల్‌హాసన్ కీలక వ్యాఖ్యలు





తమిళనాడులో తండ్రీకొడుకుల లాకప్ డెత్ కేసులో 9 మంది పోలీసులకు కోర్టు ఇటీవల మరణ శిక్ష విధించడంపై నటుడు కమల్‌హాసన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో దోషులకు శిక్ష పడటాన్ని తాను స్వాగతిస్తున్నాన ని అన్నారు. అయితే, వ్యక్తిగతంగా తాను మరణ శిక్షకు వ్యతిరేకమని చెప్పారు. 'వ్యక్తిగత ంగా నేను మరణ శిక్షను వ్యతిరేకిస్తా ను. దారుణమైన నేరాలు చేసిన వారికి యావజ్జీవ కఠిన కారాగార శిక్షలు విధించాలి' అని కమల్ అన్నారు.ప్రభుత్వ వ్యవస్థల్లో బాధ్యతాయుత వైఖరి పెరగాలని కూడా కమల్‌హాసన్ అభిప్రాయపడ్డారు. ఈ కేసుకు సంబంధించి అధికారుల చర్యల్లో అనేక లోపాలు ఉన్నాయని కమల్‌హాసన్ అన్నారు. తండ్రీకొడుకుల మృతదేహాలను పరిశీలించకుండానే ప్రభుత్వ వైద్యుడు ఒకరు సర్టిఫికేట్ జారీ చేశారని చెప్పారు. ఈ కేసులో నిజాలను దాచిపెట్టేందుక ు ప్రయత్నించిన అధికారులనూ శిక్షించాలని అన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడే వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని అన్నారు.అధికారం తమను కాపాడుతుందన్న భావనలో ఉండే వారు ఎంతటి ప్రముఖులైనా చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని చెప్పారు. ప్రజలను కాపాడాల్సిన వారే ఇంతటి దారుణానికి ఒడిగట్టడం దారుణమని అన్నారు. దోషులు తమ కుటుంబసభ్యులనూ ఇబ్బందుల పాలు చేశారని అన్నారు. ఈ కేసులో న్యాయం కోసం మృతుల కుటుంబసభ్యులు చేసిన పోరాటం, సామాజిక కార్యకర్తలు చూపిన చొరవ, సీబీఐ అధికారుల నిబద్ధత ప్రశంసనీయమని కామెంట్ చేశారు.

# వచ్చే ఎన్నికల్లో 'కుక్కర్' పార్టీ ఉండదు



**చెన్నై:** వచ్చే ఎన్నికల్లో 'కుక్కర్' పార్టీ ఉండదని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం తెలిపారు. కారైక్కుడి కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా సోమవారం పలు ప్రాంతాల్లో కార్తీ చిదంబరం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీటీవీ దినకరన్ నేతృత్వంలో ఏఎంఎంకే పలు ఎన్నికల్లో పోటీచేసి పరాజయం చవిచూసిందన్నారు. బీజేపీ కూటమిలో ఏ పార్టీ చేరినా, ఆ పార్టీని బీజేపీ బాగా కొరికి మింగేస్తుందన్నారు. దినకరన్ తనకు మంచి మిత్రుడని, అందుకోసమే ఆయన కు సలహా ఇస్తున్నానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కుక్కర్ కమలంగా మారుతుం దన్నారు.స్త్రఅన్నాడీఎంకే గతంలా లేదన్నారు. గతంలో కూటమిపై మాట్లాడాలంటే ఢిల్లీ నుంచి అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయం లేదా జయలలిత ఇంటికి వచ్చి చర్చలు జరిపేవారని గుర్తు చేశారు.. ప్రస్తుతం అన్నాడీఎంకేలో విబేధాల కారణంగా కూటమిపై ఢిల్లీలోనే చర్చలు జరుగుతున్నాయన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కారైక్కాల్‌లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కార్తీ చిదంబరం విజ్ఞప్తి చేశారు.

# 'విదేశాల్లో ఆస్తులు- ఇతర దేశాల పాస్‌పోర్టులు'- హిమంత నామినేషన్ రద్దు చేయాలని ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు!



**న్యూఢిల్లీ:** : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అసోంలో రాజకీయం వేడెక్కింది. అధికార-ప్రతిపక్ష పార్టీల నేతలు పరస్పరం ఆరోపణల అస్త్రాలు సంధించుకుంటున్నారు. తాజాగా బీజేపీ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కమిషన్?ను ఆశ్రయిం చింది. ఎన్నికల అఫిడవిట్?లో హిమంత తన భార్యకు విదేశాల్లో ఉన్న ఆస్తులు ప్రస్తావిం చలేదని ఆరోపిస్తూ ఆయన నామినేషన్ రద్దు చేయాలని ఈసీని కోరింది. ఈ మేరకు బాలు క్బారి నియోజకవర్గం నుంచి హిమంతపై పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బిదిషా నియోగ్ సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు ఫిర్యాదు సమర్పిం చారు.

హిమంతపై బిదిషా నియోగ్ తన ఫిర్యాదులో తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన భార్య రినికి భుయాన్ శర్మకు చెందిన విదేశీ ఆస్తులకు సంబంధించిన సమాచారాన్ని కావాలనే వెల్లడించలేదని పేర్కొన్నారు. ఫామ్ 26 ప్రకారం, చట్టబద్ధమైన నిబంధనలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి సమర్పించిన అఫిడవిట్‌లో ఎలాంటి విదేశీ లేదా ఆఫ్‌షోర్ ఆస్తుల గురించి ప్రస్తావించలేదని నియోగ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు దుబాయ్ ల్యాండ్ డిపార్ట్‌మెంట్ నుంచి సేకరించిన డాక్యుమెంట రీని దీనికి ఆధారంగా ఆమె సమర్పించారు.

హిమంత భార్య రినికి శర్మ దుబాయ్‌లోని అల్ బర్షా సౌత్ ఫోర్త్ ప్రాంతంలో రెండు ఆస్తులకు యజమానిగా ఉన్నారని బిదిషా ఆరోపించారు. ఇలాంటి ఆస్తులను అఫిడవిట్?లో తప్పనిసరిగా వెల్లడించాలనే నిబంధన ఉందని కానీ ఆయన ఉద్దేశపూర్వకంగానే వీటిని ప్రస్తావించలేదని బిదిషా తెలిపారు. ఇలాంటి చర్యల వల్ల ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని నిబంధనల ప్రకారం నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని ఆమె వాదించారు. అలాగే విదేశాల్లో ఉన్న ఆస్తుల సమాచారాన్ని దాచిపెట్టిన క్రమంలో ఆయనపై విచారణకు ఆదేశించి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఎన్నికల సంఘాన్ని కోరారు.

**ఈసీకి సైతం ఫిర్యాదు!**

ఈ విషయంపై కాంగ్రెస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈసీ)కు సైతం ఫిర్యాదు చేసింది. దుబాయ్, అమెరికావంటి దేశాల్లో ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 కింద విచారణ జరపాలని కోరుతూ ఈసీకి చేసిన ఫిర్యాదులో పేర్కొంది.వేరే దేశాల పాస్‌పోర్టులు కూడా!అంతకుముందు హిమంత భార్య రినికి శర్మపై కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా ఆరోపణలు గుప్పించారు. ఆమెకు ఇతర దేశాల పాస్‌పోర్ట్‌లు ఉన్నాయని, అలాగే విదేశాల్లో ఆస్తులు, బినామీ కంపెనీలలో పెట్టుబడులు ఉన్నాయని ఆరోపిం చారు. అయితే వీటిని హిమంత ఖండించారు. అవన్నీ నిరాధారా ఆరోపణలు అని కొట్టిపారే శారు. పాకిస్థాన్‌కు చెందిన సోషల్ మీడియా గ్రూపు నుంచి తీసుకున్న తప్పుడు సమాచా రంలో కాంగ్రెస్ ఈ కల్పితమైన ఆరోపణలు చేసిందని అన్నారు.


**నేటితో ముగియనున్న ప్రచారం**

కాగా, 126 స్థానాలు ఉన్న అసోం అసెంబ్లీకి ఒకే విడతలో ఇదే నెల 09న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారానికి తెరపడ నుంది.వచ్చే 04న ఫలితాలు వెల్లడికానున్నాయి.

**ఆరోసారి గెలుపుపై గురి**

2001 నుంచి హిమంత జాలుక్బారి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. 2001, 2006, 2011. 2016, 2021లో వరుసగా ఐదుసార్లు ఇక్కడి నుంచే పోటీచేసి విజయం సాధించారు. ఇప్పుడు ఆరోసారి గెలుపుపైన గురిపెట్టారు. గత ఎన్నికల్లో (2021) కాంగ్రెస్ అభ్యర్థి చంద్ర బోర్తకుర్?పై హిమంత 77.70 శాతం ఓట్లతో లక్షకుపైగా మెజార్టీతో విజయం సాధించారు.

# సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై విపక్షాల అభిశంసన తీర్మానం తిరస్కరణ



**న్యూఢిల్లీ:** : భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌పై విపక్షాలు ఇచ్చిన అభిశంసన తీర్మానం తిరస్కరణకు గురైంది. ఈ తీర్మానాన్ని పార్లమెం టులో ప్రవేశపెట్టాలని కోరుతూ ప్రతిపక్షాలు గత నెలలో ఇచ్చిన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ తిరస్కరించారు. ఈ విష యాన్ని రాజ్యసభ సచివాలయం విడుదల చేసిన బులెటిన్‌లో వెల్లడించింది. అలాగే, అటు లోక్‌సభలోనూ ఈ నోటీసు తిరస్కరణకు గురైంది. సీఈసీని విధుల నుంచి తొలగించాల ంటూ విపక్షాలు ఇచ్చిన అభిశంసన నోటీసును లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సైతం తిరస్కరిం చారు.దేశంలోనే తొలిసారిగా సీఈసీపై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం ఇదే తొలిసారి. జ్ఞానేశ్‌కుమార్‌పై పక్షపాతం, ఓట్ల తొలగింపు, అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించడం వంటి 7 అభియోగాలను విపక్షాలు మోపాయి. 130 మంది లోక్‌సభ ఎంపీలు, 63 మంది రాజ్యసభ సభ్యులు నోటీసుపై సంతకం చేశారు. రాజ్యాంగంలోని 324(5) అధికరణం కింద గతనెల 12న పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో విపక్షాలు నోటీసులు ఇచ్చాయి. అయితే ఆ నోటీసులను అనుమతించడానికి సభాపతులు నిరాకరించినట్లు ఉభయసభల సచివాలయాలు పేర్కొన్నాయి. విపక్షాలు ఇచ్చిన నోటీసులను అన్నివిధాలా పరిశీలించినట్లు చెప్పాయి. అందులో ఇమిడి ఉన్న విషయాలు, ఉద్దేశాలను అన్ని కోణాల్లో పరీక్షించిన అనంతరం న్యాయమూర్తుల విచారణ చట్టం-1968లోని సెక్షన్ 3 కింద తమకున్న అధికారాలను ఉపయోగించి పేర్కొన్నాయి.సుప్రీంకోర్టు న్యాయమూర్తి తొలగించే విధానమే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) ప్రకారం, ప్రధాన ఎన్నికల కమిష నర్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించడానికి అనుసరించే ప్రక్రియ ఉంటుంది. ముందు పార్లమెంట్?లోని ఉభయ సభల్లో సీఈసీ తొలగింపు తీర్మాన నోటీసులు ఇవ్వాలి. అందుకోసం లోక్‌సభలో నోటీసు ఇవ్వడాని ఏర్పాటు చేస్తారు. అందులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి/ న్యాయమూర్తి, దేశంలోని ఏదొక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఎవరైనా ప్రముఖ న్యాయకోవిదుడు ఉంటారు. ఈ కమిటీ అభిశంసన కారణాలను విచారిస్తుంది. కోర్టు మాదిరిగానే సంబంధిత వ్యక్తులను విచారిస్తారు. సీఈసీపై వచ్చిన ఆరోపణలు నిజమని త్రిసభ్య కమిటీ ధ్రువీకరిస్తేనే, అభిశంసన తీర్మానంపై పార్లమెంటు ఉభయ సభల్లో ఓటింగ్ నిర్వహిస్తారు. ఎంపీల ఆమోదాన్ని పొందాల్సి ఉంటుంది. ఓటింగ్‌లో పాల్గొనే ఎంపీల్లో 2/3 వంతు మంది తీర్మానాన్ని బలపర్చాలి. ఉభయసభలూ ఆమోదించాక అభిశంసన ప్రక్రియ పూర్తవుతుంది. ఆ తర్వాత సీఈసీని పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేస్తారు. అయితే చర్చల సమయంలో సభ ప్రవేశద్వారం వద్ద నిలబడి సీఈసీ కూడా తనను తాను సమర్థించుకునే అవకాశం కల్పిస్తారు. తానుకు తానుగా వైదొలగుతున్నట్లు గానీ ఆయన ప్రకటిస్తే దానినే రాజీనామాగా పరిగణిస్తారు. అప్పుడు ఆయనకు పింఛన్, ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. పార్లమెంటే ఆయన్ని తొలగిస్తే మాత్రం ఇవి రావు.కాగా, ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో లోక్?సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. రెండ్రోజుల చర్చ అనంతరం జరిగిన ఓటింగ్?లో మూజువాణి ఓటుతో సభ దీనిని తిరస్కరించింది.

# ఖమేనీ కోమాలో ఉన్నారా.. కీలక నిర్ణయాలలో ఆయన ప్రమేయం లేదా..



**ఇరాన్ :** సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ చాలా రోజుల నుంచి కోమాలో ఉన్నారా? ప్రస్తుతం ఖోమ్ నగరంలో చికిత్స పొందుతున్నారా? ఇరాన్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో మొజ్తాబా ప్రమేయం ఏమీ లేదా?.. అవుననే అంటోంది అంతర్జాతీయ మీడియా. మొజ్తాబా ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నట్టు అమెరికా-ఇజ్రాయెల్ దేశాల నిఘా సంస్థలకు తెలుసని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. మొజ్తాబా తీవ్ర అనారోగ్యంతో ఉన్నందువల్ల నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపింది .అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన కుమారడు మొజ్తాబా ఖమేనీని తదుపరి సుప్రీం లీడర్‌గా ఎన్నుకున్నారు. సుప్రీం లీడర్ అయిన తర్వాత కూడా మొజ్తాబా ఎక్కడా కనిపించలేదు. మొజ్తాబా తీవ్రంగా గాయపడ్డార ని, ప్రాణాలు కూడా కోల్పోయి ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఖమేనీని చికిత్స నిమిత్తం రష్యాలోని మాస్కోకు తరలించారని కూడా వార్తలు వచ్చాయి మొజ్తాబా ఖమేనీ ఇరాన్‌లోనే ఉన్నారని, బయటకు వెల్లడించలేని కారణాల వల్ల ఆయన బహిరంగంగా కనిపించడం లేదని రష్యా రాయబారి తెలిపారు కాగా, మోజ్తాబా ఖమేనీ ఆరోగ్యంపై వచ్చిన ఈ వార్తలు ఇరాన్ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశం ఉంది. అయితే ఇప్పటివరకు ఇరాన్ ప్రభుత్వం లేదా అధికార వర్గాలు ఈ వార్తను అధికారికంగా ధ్రువీకరించలేదు.

# సీఎం భార్యపై పాస్‌పోర్ట్ ఆరోపణలు



**న్యూఢిల్లీ:** అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ భార్య రిణికి భూయాన్ పోలీసు కేసు పెట్టడంతో అస్సాం పోలీసుల బృందం కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా ( నివాసానికి మంగళవారంనాడు వెళ్లారు. రిణికి భూయాన్‌కు మూడు దేశాల పాస్‌పోర్టులు, విదేశాలతో ఆస్తులు ఉన్నాయని, వాటిని అఫిడవిట్‌లో సీఎం వెల్లడించకుండా దాటిపె ట్టారని పవన్ ఖేడా ఇటీవల ఆరోపించారు. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమని రిణికి భూయాన్ ఖండించారు. ఆయనపై పోలీసు కేసు పెట్టారు. దీంతో అస్సాం పోలీస్ టీమ్ పవన్ ఖేడాను ప్రశ్నించేందుకు నిజాముద్దీన్ ఏరియా పోలీసులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లారు. పవన్ ఖేడా అక్కడ లేకపోవడంతో ఆయన కోసం వేచిచూస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో లేరని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన తెలంగాణలో ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు.యూఏఈ, ఆండిగ్వా బార్బుడా, ఈజిప్ట్ నుంచి హిమంత బిశ్వ శర్మ భార్య పేరుతో మూడు పాస్‌పోర్టులు ఉన్నాయని ఇటీవల జరిపిన మీడియా సమావేశంలో పవన్ ఖేడా ఆరోపించారు.

# ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో 'పేలు' మాదిరిగా ఏరిపారేశారు



**బంగాల్ :** ఓట్ల తొలగింపుపై బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ తీవ్రస్థాయిలో స్పందించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్?ఐఆర్) తర్వాత మతువా, మైనారిటీలకు చెందిన ఓట్లను ఈసీ తొలగించిందని ఆరోపించారు. ముర్షిదాబాద్, మాల్దా, ఉత్తర దినాజ్‌పుర్ వంటి గణనీయమైన మైనారిటీ జనాభా ఉన్న జిల్లాల్లో ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో పేల మాదిరిగా ఏరివేస్తున్నారని మమతా ఆరోపించారు. అయితే, ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగించిన వారి పక్షాన టీఎంసీ న్యాయ పోరాటం చేస్తుందని ఆమె తెలిపారు. ఈ విషయంపై తాము సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించడంతో దాదాపు 32 లక్షల పేర్లను ఈసీ ఓటరు జాబితాలో తిరిగి చేర్చిందని చెప్పారు. అలాగే, జాబితాలో పేర్లు లేని వారు ట్రైబ్యునల్ ఎదుట హాజరవ్వాలని సూచించారు. నాదియా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు. అలాగే, చొరబాట్లపై కేంద్ర వైఖరిని మమతా ప్రశ్నించారు. దేశ సరిహద్దులను రక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మమత స్పష్టం చేశారు. ఈ విషయంలో కేంద్రం, తమ ప్రభుత్వాన్ని నిందించడం సరికాదని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సహా హక్కులను కాపాడుకునేందుకు బంగాల్ పౌరులంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు బంగాల్? ప్రజల గౌరవాన్ని, గుర్తింపును కాపాడే పోరాటమని అభివర్ణించారుదాదాపు 91 లక్షల మంది ఓటర్లను తొలగించారు!

ఇదిలా ఉండగా, ఎస్?ఐఆర్? ప్రక్రియ అనంతరం బంగాల్? ఓటర్ల జాబితా నుంచి దాదాపు 91 లక్షల మంది ఓటర్లను తొలగించారు. అయితే, రాష్ట్రానికి సంబంధించి తుది జాబితా ఇంకా ప్రకటించాల్సి ఉంది. అయితే, ఈ విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్దిష్ట వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగిస్తున్నారని మమతా ఆరోపించారు.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017 ) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111